విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 21 సెప్టెంబరు 2025 8 పేజీలు

చెత్తనే కాదు... చెత్త రాజకీయాలను

క్లీన్ చేస్తాం

కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యం

రాష్ట్ర నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమి వేస్తాం

వరికపూడిశెలతో ప్రతి పల్లెకు తాగు, సాగు నీరిస్తాం : సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-మాచర్ల : ఆరు దశాబ్దాలుగా పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి ప్రతి పల్లెకు నీరందిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని దేవాళ్ళమ్మ చెరువు గట్టు పరిసర ప్రాంతంలో ఉన్న చెత్తా చెదారం వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి తొలగించారు. అనంతరం హైవే పక్కన ఏర్పాటు చేసిన సభా వేదికపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నాడు వైసీపీ పాలనలో మాచర్లలో ఎన్నికలు జరగలేదని, నాయకులపై దాడి అవినీతి, అరాచకం రాజీ మేలిందన్నారు. కూటమి పాలన వచ్చాకే మాచర్ల ప్రజలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించిందన్నారు. బీసీ వర్గానికి చెందిన జాలయ్య, తోట చంద్రయ్యలను దారుణంగా హతమార్చిన ఘటనలను ఆయన గుర్తుచేశారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి బాటలో నడిపిస్తూ ఎన్నికల హామీలుగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి చూపిస్తున్నామన్నారు. 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డల సంరక్షణ, అన్నదాత సుఖీభవ, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, యువగళం ద్వారా యువతకు ఉద్యోగాలు, అన్నదాత సుఖీభవ, 64 లక్షల మందికి పెన్షన్లు ఎన్టీఆర్ భరోసా వంటి పథకాలను విజయవంతంగా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేదరికం లేని -మిగతా 2 లో ...

ప్రజల సహకారంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యం సాధ్యం

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-తెనాలి : ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. చినరావూరులో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ -మిగతా 2 లో ...

అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం

- దసరా ఉత్సవాలకు 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- సాధారణ భక్తుల సౌకర్యార్థం రూ. 500 దర్శనాలు రద్దు
- ఏఐ టెక్నాలజీతో క్యూ లైన్లలో భక్తుల రద్దీపై నిరంతర పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే దసరా మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. కనీసం 20 లక్షల మంది భక్తులు ఈసారి ఉత్సవాలకు వచ్చే అవకాశముందని.. అస్థాయిలో ఏర్పాట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తెలిపారు. దసరా మహోత్సవాలు-2025పై శనివారం కనకదుర్గమ్మ ఆలయం మహా మండపం ఆరో అంతస్తులో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఈవో వీకే శీనానాయక్.. ఆలయ పండితులు, అధికారులతో కలిసి మీడియా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎంతమంచి భక్తులు వచ్చినా ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఈసారి ఏర్పాట్లు చేశామని.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకుంటూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వినూత్న విధానాలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో -మిగతా 2 లో ...

'సైక్లోసాన్'తో స్వచ్ఛత పై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కలెక్టర్ డీకె.బాలాజీ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం నుండి సైకిల్ తొక్కుతూ సైక్లసాన్ ప్రారంచి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సైకిల్ ర్యాలీ రహదారులు, భవనాలు, అతిది గృహం, పరాసుపేట, చిలకలపూడి మీదుగా మంగినపూడి బీచ్ వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిదులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ నుండి మంగినపూడి బీచ్ వరకు సైక్లోసాన్ కార్యక్రమాన్ని చేపట్టి స్వచ్ఛత గురించి అవగాహన కల్పిస్తూ మంగినపూడి బీచ్ లో తీరప్రాంత -మిగతా 2 లో ...

రెండు రోజుల్లో ఆరోగ్య సర్వే పూర్తి కావాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అతిసార లక్షణాలు కనిపించిన ప్రాంతాల్లో ఆరోగ్య సర్వే రెండు రోజులలో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. సెప్టెంబర్ 16వ తేదీ నుంచి వివిధ ప్రాంతాల్లో అతిసార లక్షణాలు కనిపించాయన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సందర్శించామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఆశా, ఏ.ఎన్.ఎం లు పటిష్టంగా పనిచేయాలన్నారు. ఆశా, ఏఎన్ఎంలకు తెలియకుండా కేసులు వస్తే దానిని వారి వైఫల్యంగానే భావిస్తామని అన్నారు. ఆశా, ఏఎన్ఎంల వద్దకు వెళ్లకుండా ఆర్ఎంపీ దగ్గరకు వెళుతున్నారంటే సంబంధిత ఆశా, ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని ఆమె -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

చెత్తనే కాదు... చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం

రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో పన్నుల భారాన్ని తగ్గించామన్నారు. బీసీల పార్టీ అంటేనే టీడీపీ అని అన్నారు. 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని అందరూ సహకరించాలన్నారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనుకున్న ప్రకారమే సీఎం చంద్రబాబు సాగర్ రోడ్డులోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో హెలికాప్టర్ ద్వారా మాచర్లకు చేరుకున్నారు. సీఎం చంద్రబాబు సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యం సాధ్యం

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని సీఎం చంద్రబాబు ఒక లక్ష్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం నిర్వహణలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని మంత్రి సూచించారు. పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన పనులపై మున్సిపల్ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను సమీక్షించుకునేందుకు డివిజన్‌లో వాట్సాప్ సేవలను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రానున్న కాలంలో పట్టణంలో అన్ని డివిజన్‌లలో వాట్సాప్ సేవలను విస్తరిస్తామన్నారు. పరిశుభ్రత మెరుగుపర్చడంలో భాగంగా మున్సిపాలిటీ దాదాపు రూ.12 కోట్ల వ్యయంతో 350 మంది పారిశుద్ధ్య సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో కలిసి పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ప్రజలు కూడా తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా అందించాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, పురుగులు, పాములు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో, ఆ స్థలాల పరిశుభ్రత బాధ్యత యజమానులదేనన్నారు. అవసరమైతే జరిమానాలు విధించాలని, పరిశుభ్రతలో ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, డీఎస్పీ జనార్ధనరావు, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికరమేష్, కౌన్సిలర్ కుర్రా సుజాత తదితరులు పాల్గొన్నారు.

'సైక్లోసాన్'తో స్వచ్ఛత పై అవగాహన

పరిశుభ్రత దినోత్సవంగా పాటించడం జరుగుతుందని, జిల్లా ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి,పొడి చెత్త వేరుచేసి మున్సిపాలిటీ, గ్రామపంచాయితీ సిబ్బందికి అందచేయాలన్నారు. ఒక్కసారి వాడిపడేసే ప్లాస్టిక్ వాడకాన్ని ఖచ్చితంగా తగ్గించి రానున్న పర్యావరణ ముప్పును నివారించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు, విద్యార్థులు కలిసి మంగినపూడి బీచ్ లో చెత్తచెదారాలను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి రామలక్ష్మన్, డివిస్ఓ ఝాన్సీలక్ష్మి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రోజుల్లో ఆరోగ్య సర్వే పూర్తి కావాలి

ఆదేశించారు. ఆసుపత్రుల్లో చేరిన వారి వివరాలు ఆధారంగా రెండు కేసులు కంటే ఎక్కువ వచ్చిన ప్రాంతాల్లో సర్వే మరింత పక్కాగా జరగాలని స్పష్టం చేశారు. ప్రతీరోజు పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని అన్నారు. హాట్ స్పాట్‌లను గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి. రమణ, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయితీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, అధికారులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కార్పొరేషన్

శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంట్రాక్టర్

మూలి సాంబశివరావు, బుద్దె రాజా విమర్శ

విశాలాంధ్ర-విజయవాడ: కార్మిక చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలే వాటిని కాలరాస్తున్నాయని, కనీస వేతన చట్టాల అమలు చేయాలని తీర్మానాలు చేసినా నగరపాలక సంస్థ మాత్రం చట్టాలను గాలికి వదిలేసిందని ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు విమర్శించారు. శనివారం రాజీవ్ గాంధీ పార్క్ లో జరిగిన కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కనీస వేతనం రూ 21వేలు తగ్గకుండా ఉండాలని అది ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి వర్తింపజేయాలని చట్టాలు చెబుతున్నప్పటికీ వాటిని నగరపాలక సంస్థ ఏమాత్రం అమలు చేయడం లేదని విమర్శించారు. టెండర్లు పిలిచేటప్పుడే వారికి ఇష్టం వచ్చిన ధరకు పిలవటం, టెండర్ పొందిన కాంట్రాక్టర్ అతనికి నచ్చినంత కార్మికునికి ఇవ్వటం ఇలా కార్మికుల శ్రమని దోచుకోవటం పరిపాటి అయిపోయిందని విమర్శించారు. 7వ వేతన చట్టం ప్రకారం కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని తీర్మానించగా ప్రస్తుతం 8వ వేతన చట్టం కూడా రేపోమాపో కొత్త కనీస వేతనాలను ప్రకటించటం జరుగుతుందని కానీ నేటి వరకు 7వ వేతనం చట్టాన్ని అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. నగరపాలక సంస్థలో తమకి ఇష్టం వచ్చినట్లుగా జరుగుతున్న టెండర్ల ప్రక్రియని నిలుపుదల చేసి కనీస వేతన చట్టం ప్రకారం పిలవాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ కూడా కాంట్రాక్టర్లు చెల్లించడం లేదని దీనిపై నగరపాలక సంస్థ ఏమాత్రం అజమాయిషీ చేయడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్ట్రీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దారా రాంబాబు, సహాయ కార్యదర్శి తుప్పాకుల ప్రతాప్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీ ...

మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా ఏ జోసెఫ్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె రహీం, కార్యదర్శిగా వి. గణేష్, సహాయ కార్యదర్శిగా డి గురునాథం, కోశాధికారిగా యం గురవయ్య, కమిటీ సభ్యులుగా రాజేష్, ఆకేష్ తదితరులను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం

అమ్మవారి దర్శనం మధురానుభూతిని కలిగించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 500 టికెట్‌ను రద్దు చేశామని.. అదేవిధంగా రద్దీ ఎక్కువగా లేని ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య వీఐపీ దర్శనాలు ఉంటాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. వినాయక గుడి నుంచి.. టోల్ గేట్ ద్వారా కొండపైకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లతోపాటు ఇతర క్యూలైన్లలో ప్రతి 100 మీటర్లకు క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ బ్యాక్ తెలిపేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి 50 మీటర్లకు ఒక అత్యవసర ద్వారాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. 90 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదయ్యేలా క్యూలైన్లలో వేచిఉండే సమయాన్ని బాగా తగ్గించేందుకు కృషిచేస్తున్నామన్నారు. మోడల్ గెస్ట్‌హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి 500 సీసీటీవీలను అనుసంధానించినట్లు కలెక్టర్ తెలిపారు.

కృత్రిమ మేధతో క్యూలైన్ల పర్యవేక్షణ:

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మూలానక్షత్రం రోజున ముఖ్యమంత్రి అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. మొత్తం ప్రాంతాన్ని 35 సెక్టార్లుగా విభజించి.. ఒక్కో సెక్టారుకు రెవెన్యూ, వీఎంసీ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలను నియమించామని వివరించారు. 100 మీ. – 500 మీ. పరిధిలోని సెక్టార్‌లో ఏ సమస్య ఎదురైనా ఈ బృందాలు తక్షణం స్పందించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాయని.. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందిస్తాయని వివరించారు. సమష్టిగా పనిచేసి దసరా మహోత్సవాలను విజయవంతం చేద్దామని.. ఈ ప్రక్రియలో మీడియా భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సూచనలను పరగణనలోకి తీసుకొని ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేద్దాం..

దసరా మహోత్సవాల మహా యజ్ఞంలో భాగమవుతున్న ప్రతిఒక్కరూ స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు, రవాణా, శాంతిభద్రతల పరిరక్షణ.. ఇలా ప్రతి అంశంలోనూ కొండపైన, కొండ కింద ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు.వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం.. చాలా ముఖ్యమైన పారిశుద్ధ్యం, మినరల్ వాటర్ పంపిణీ, మరుగుదొడ్ల వంటి వాటికి సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. 40 పాయింట్లలో 25 లక్షల వాటర్ బాటిళ్లను సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. మూడు షిఫ్టుల్లో 1,600 మంది సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. 405 మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ధ్యానచంద్ర వెల్లడించారు.ఆలయ ఈవో వీకే శీనా నాయక్.. లడ్డూ ప్రసాదాల తయారీ, విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాదం అందించేందుకు చేసిన ఏర్పాట్లు తదితరాలను వివరించారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీటితో పాటు పాలు, మజ్జిగ, బిస్కట్ ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు.

ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన శనివారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గుంటూరు జిల్లాకు చెందిన సుధీర్‌బాబు తన కుమార్తెను విజయవాడ లబ్బీపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదివిస్తున్నాడు. డింపుల్ బార్ వీధిలో ఇల్లు అద్దెకు తీసుకుని కుమార్తెతో కలిసి ఉంటున్నారు. శుక్రవారం రాత్రి తన ఇంటికి తాళం వేసి కుమార్తెతో కలిసి స్వగ్రామానికి వెళ్లారు. ఇంటి తాళం పగలగొట్టి ఉందని చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో ఉండాల్సిన రెండు బంగారు చైన్‌లు, వెండి పట్టీలు కనిపించలేదు. దీంతో బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. ఈఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల్లో మాచవరం పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు రౌడీషీటర్లను గుర్తించినట్లు తెలిసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నటనా పరిపూర్ణుడు అక్కినేని

వేములు హజరత్తయ్య గుప్తా

విశాలాంధ్ర-విజయవాడ: పద్మవిభూషణ్ పొందిన తొలి తెలుగు నటుడిగా సాంఘిక, జానపద, పౌరాణిక చిత్రాలలో పలు పాత్రలు 256 సినిమాల్లో నటించిన అక్కినేని నాగేశ్వరరావు నటనా పరిపూర్ణుడని రాష్ట్ర నటీనట నాట్య వత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా కొనియాడారు. వేముల చారిటీస్ సేవా, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అక్కినేని 101వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ ఎన్నో అవార్డులు, ప్రశంసలు అందుకున్న ప్రేక్షకాభిషేకం పొందిన ప్రేమాభిషేక రికార్డులు, దేవదాసు లాంటి మహోన్నత నటనా విశ్వరూపమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సినిమా పరిశ్రమ రావడంలో కంకణ బద్ధుడై ప్రయత్నం లేకుండానే అవకాశం అందుకుని ధర్మపత్ని సినిమా ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారని గుర్తు చేశారు. తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో నటించి, మెప్పించి, ఒక్క నవరాత్రి సినిమాలో 9 పాత్రలు పోషించి రికార్డు సొంతం చేసుకున్నారని తెలిపారు. చదువు లేకపోయినా ఆంగ్లంలో సైతం అనర్గళంగా మాట్లాడి ప్రయత్నిస్తే విజయం సొంతం చేసుకోవచ్చు అని మార్గదర్శకత్వం చేసిన నటుడు, నిర్మాత హాస్య చతురత, సునిశిత విమర్శకులు అన్నారు. ఆయనతో కొన్ని సభలలో పాల్గొనడమే కాకుండా వారి సినీ రంగంలో 50 ఏండ్లు, రంగస్థలం లో 60 యేండ్లు, నిజజీవితం లో 70 యేండ్లు నిండిన సందర్భంగా జరిగిన సభకు సన్మాన పత్రం రచించి,చదివి, సమర్పించి అక్కినేనితో అభినందనలు పొందడం గర్వకారణమన్నారు. గుడివాడలో జరిగిన లయన్స్ జిల్లా కాన్ఫరెన్స్ లో వ్యాఖ్యాత గా స్వరానికి ఆశీస్సులు పొందడం, హైదరాబాద్ లో వారి చివరి రోజులలో భాష భావ వ్యక్తీకరణ ని మెచ్చుకుంటూ ఆయన చేతుల మీదుగా సత్కారం పొందడం తన అదృష్టం అని అక్కినేనితో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. ఈ. కార్యక్రమంలో వాసవి క్లబ్ ల వైస్ గవర్నర్ మాజేటి హరిప్రసాద్, పి. రవికుమార్, కేశవ రామా రావు, ఆళ్ళ వెంకట్రావు, యలమంద రావు, లక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు కొత్త అమ్మవారి ఆలయం ముస్తాబు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా ఉత్సవాలకు విజయవాడ చిట్టినగర్‌లోని నగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం ముస్తాబైంది. ఈనెల 22వతేదీ నుంచి అక్టోబర్ 2వతేదీ వరకు దసరా ఉత్సవాలు జరుగుతాయని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావులు పర్యవేక్షణలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. దేవస్థానంకు విద్యుత్ దీపాలంకరణ, క్యూలైన్లు, మంచినీరు ఏర్పాటు చేశారు. కుంకుమపూజకు వచ్చే భక్తులందరూ కూడా అమ్మవారి ఆస్థానమండపంలో ఆశ్వీజ శుద్ధ పాడ్యమి ఈనెల 22వతేదీన ఉదయం 8గంటలకు దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ దసరా ఉత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు అమరలింగేశ్వర కృష్ణప్రసాద్ శర్మ శిష్యబృందంతో 11 రోజులు ఉత్సవాలు నిర్వహించనున్నారు.

శాంతిభద్రతల నడుమ దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-గుడివాడ : దసరా పండుగ సందర్భంగా భక్తుల ఎటువంటి అసౌకర్యాలు లేకుండా, శాంతిభద్రతల పరిరక్షణగా జరుపుకోవాలని రూరల్ ఎస్ఐ చంటిబాబు అన్నారు. శనివారం స్థానిక తాలుకా పోలీసు స్టేషన్‌లో గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దసరా ఉత్సవ కమిటీలతో ఎస్ఐ చంటిబాబు అవగాహన సమావేశం నిర్వహించారు. పండుగ కార్యక్రమాలు, శోభాయాత్రలు, అలంకరణలు సమయపట్టికలోనే జరగాలని, రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం కలిగించే డీజేలు, లౌడ్‌స్పీకర్లు నియంత్రణలో ఉంచాలన్నారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా వాహన పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణలో కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలన్నారు.

అంగీకార్-2025 బ్రోచర్, పోస్టర్స్ ఆవిష్కరణ



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమిషనర్ చాంబర్‌లో పీఎంఏవై అర్బన్ 2.0లో భాగంగా అంగీకార్-2025 బ్రోచర్, పోస్టర్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్-2025 ప్రచార అవగాహనా కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ లబ్ధిదారులకు, ప్రజలకు ఈ పథకం యొక్క ప్రయోజనాలు తెలియజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వియంసి యూసిడి పీవో పి.వెంకటనారాయణ, సీఎల్‌టీసీ సమత, సాంకేతిక నిపుణులు సుజాత, శేఖర్ పాల్గొన్నారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర, ఉయ్యూరు : భార్య భర్తల మధ్య విభేదాలతో వివాహిత శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉయ్యూరు పట్టణ పోలీసుల వివరాల ప్రకారం స్థానిక కాపుల రామాలయం సమీపాన నివసించే పువ్వాడ శిరీష(22) నాలుగు సంవత్సరాల క్రితం ముదునూరు కు చెందిన ఆరేపల్లి ప్రవీణన్ను ప్రేమించి వివాహం చేసుకుంది. ఇరువురి మధ్య విభేదాలు రావడంతో నాలుగు నెలల క్రితం ఉయ్యూరులో పుట్టింటికి వచ్చి తలితండ్రులతో కలసి ఉంటుంది. మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరివేసుకుంది. తండ్రి ఇంటికి వచ్చి చూడగా తలుపువేసుకుని ఇంటిలో ఫ్యాన్కు వేలాడుతూ కన్పించింది. కిందికి దించి చూడగా అప్పటికే మృతిచెందినట్టు అందిన సమాచారం మేర సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ధర్యాప్తుచేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ముందంజలో ఉంచాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరం ఎల్లప్పుడూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ముందంజలో ఉంచాలని ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక అజిత్‌సింగ్ నగర్‌లోని ఎంకే బేగ్ స్కూల్ వద్ద శనివారం నగరపాలక సంస్థ నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమా, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఏ జి.జయలక్ష్మి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సర్వేక్షన్ 2024లో విజయవాడకు గార్బేజ్ ఫ్రీ సిటీగా, 7 స్టార్ రేటింగ్ వచ్చినందుకు మనం దాన్ని జాగ్రత్తగా నిలబెట్టుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జయప్రదం చేయటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఎల్లప్పుడూ వారి సహకారం ఉంటే విజయవాడ కచ్చితంగా అత్యుత్తమ పురస్కారాలు లభిస్తాయని అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగరంలో జనవరి నుండి ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్విరామంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో కూడా టెర్రస్ గార్డెన్ మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ షాహినా సుల్తానా మాట్లాడుతూ మహిళలు ఇళ్లపై టెర్రస్ గార్డెనింగ్ చేయడం వల్ల సేంద్రియ కూరగాయలను తింటూ ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. నగరపాలక సంస్థ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తూ ప్రజలని ప్రోత్సహించాలని సూచించారు. ఎంకే బేక్ స్కూల్, మాకినేని బసవ పున్నయ్య ఇండోర్ స్టేడియంలో విద్యార్థులు 300 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డా.డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కే.ప్రభుదాస్, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, సీఎంవోహెచ్ డా.అర్జునరావు, ఏఎంవోహెచ్ డా.బాబు శ్రీనివాస్, ఎంకే బేగ్ స్కూల్ హెచ్ఎం హుస్సేన్, సిటీ టెర్రస్ గార్డెన్ సభ్యులు సురేష్, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా దసరా నవరాత్రుల వేడుకల ఏర్పాట్లు

దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎలాంటి లోపం ఉండకుండా పనులు శరవేగంగా నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కమిషనర్ దసరా ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా స్థానిక కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, కెనాల్ రోడ్, వినాయకుని గుడి, వన్‌టౌన్ ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా యాత్రికులకు త్రాగునీటి సౌకర్యం ఏపి పాయింట్ల వద్ద కల్పిస్తున్నారు, క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం నలుమూల నుంచి వచ్చే అమ్మవారి దర్శనానికి వచ్చే యాత్రికులకు ఎలాంటి లోపం ఉండరాదని, కన్వేయర్ బెల్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దేవినేని రమణ జయంతి

విశాలాంధ్ర-కంచికచర్ల : నందిగామ నియోజకవర్గ రైతాంగానికి సాగు, తాగునీరు అందించిన ఘనత దేవినేని వెంకటరమణకే దక్కిందని అందుకే ప్రజల గుండెల్లో నేటికీ సుస్థిర స్థానం సంపాదించారని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ జయంతిని పురస్కరించుకొని కంచికచర్ల టిడిపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వేమ కిషోర్ ఆధ్వర్యంలో దేవినేని వెంకటరమణ చిత్రపటానికి కోగంటి బాబు, నాయకులు కార్యకర్తలు చెవిటికల్లు సెంటర్లోని దేవినేని వెంకటరమణ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు మాట్లాడుతూ మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ నందిగామ నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు గుత్తారత్నం మండల క్లస్టర్ ఇంచార్జ్ తాడపనేని లక్ష్మణరావు,నన్నపనేని నరసింహారావు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్, గూడవల్లి గణేష్ షేక్ జానీ గుత్తరమేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రొంపిచర్ల శ్యాము, షేక్ మస్తాన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు, కోపూరు ఫణి, బుడ్డి సూర్య ప్రకాష్, పుల్లగూర బాబు, బండ్లమూడి బుజ్జి, శంకర్రావు బర్రె ,కొండూరు శరత్, జంపని రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి ప్రభాకర్‌రావు, కలతోటి అజయ్, ఓర్సురాజేష్, నాగవరపు స్వామి, తాళ్లపల్లి వెంకటరావు, చలువాది నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

పిడుగులతో కూడిన వర్షం

విశాలాంధ్ర, కూచిపూడి. : మొవ్వ మండలంలో శనివారం రాత్రి ఆకస్మికంగా వాతావరణ మారి గాలులు, పిడుగులు, ఉరుములు, మెరుపులు తోపాటు వర్షం కురిసింది. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. బార్లపూడి రోడ్ లో కళాపీఠంవద్ద, హై స్కూల్ దాటినతర్వాత మలుపు ప్రాంతంలో నిర్మించింది. మండలంలో పలు ప్రాంతాలలో ఇదే పరిస్థితి కొనసాగింది

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధికలు అన్నారు. శనివారం చల్లపల్లి లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిం చారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, ఇన్చార్జి ఎంపీడీవో అతావుల్లా, ఈవో పివి. మాధవేంద్రరావు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

జువ్వనపూడిలో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని జువ్వనపూడి గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు స్థానిక అంగనవాడి కేంద్రంలో నిర్వహించినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు మండల పెదపారుపూడి సెక్టర్ సూపర్వైజర్ జి. అరుణ కుమారి శనివారం తెలిపారు. అలాగే వెంట్రప్రగడ సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ ఎం. శివ నాగమణి తమ్మలంపాడు అంగనవాడి కేంద్రంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యలమర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ పద్మ అనురాధ ఈ సందర్భంగా జువ్వనపూడిలో మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన పుష్టికరమైన ఆహారం తీసుకునే విధానమును వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చని మొక్కలే భవితకు ఆధారం : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో శనివారం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పచ్చని వాతావరణం వలన కలిగే ప్రయోజనాలు, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, హరితహారం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి. నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏఆర్. సత్యన్నారాయణ, గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల నిర్వాహణ, పర్యవేక్షణకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహాల నిర్వాహణకు దరఖాస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక వెహికల్ డిపో వద్ద 100 పడకలు, సితార సెంటర్ వద్ద 100 పగకలు, హనుమాన్‌పేట వద్ద 100 పడకలు, కృష్ణలంక రాణిగారితోట వద్ద 50 పడకలతో నిరాశ్రయులకు వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా నిరాశ్రయుల వసతి గృహాల నిర్వాహణ, పర్యవేక్షణకు ఒక ఏడాది కాలానికి ఆసక్తిగల రిజిస్టర్ చేయబడిన ఎన్జీవోలు, సీఎస్ఓలు, నిరాశ్రయుల సమిష్టి సంఘాలు, సంయం సహాక సంఘాలు, సీబీవోలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, పబ్లిక్ లేదా ప్రయివేటు సెక్టర్ల కంపెనీలు, అసోసియేషన్లు నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఆశక్తిగల వారు తమ ప్రతిపాదనలను సెప్టెంబర్ 26వ తేదీ సాయంత్రం 5గంటలలోపు యుసీడీ విభాగంలో అందజేయాలని తెలిపారు.

అనధికార లే అవుట్ లను ధ్వంసం

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్లలో ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మకాలు కొనసాగిస్తున్న అనధికార లేఅవుట్లను సిఆర్డిఏ అధికారులు శనివారం ధ్వంసం చేశారు. గ్రావెల్ రోడ్లను, ప్లాట్లుగా విభజించి వేసిన రాళ్లను జెసిబి సహాయంతో తొలగించారు. సిఆర్డిఏ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకయ్య మాట్లాడుతూ ప్రజలు అనధికార లేఔట్లను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని తెలిపారు. సిఆర్డిఏ అనుమతులు పొందిన ప్లాట్లను మాత్రమే ప్రజలు కొనుగోలు చేయాలని సూచించారు. జుజ్జూరు రోడ్డు ప్రక్కన వేసిన ప్లాట్ల కు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో రోడ్లను ప్లాట్ల రాళ్లను తొలగించడం జరిగిందన్నారు.

CHANGE OF NAME

I, Mohammed Nuruddin (Old Name) S/o. Gouse Mohiddin, residing at # 1-543, Rajeev Nagar, Gudivada, Krishna Dist.I Changed my name to **Mohammad Nooruddin** (New Name). Hence forth I will beknown as **Mohammad Nooruddin**

CHANGE OF NAME

I, NIKITA KUMARI JAIN (Old Name), W/o. DILIP KUMAR JAIN, Resident of Door No:9-3-151, 2nd Floor, Matruchaya, Brahmin Street, Vijayawada - 520001, NTR District, Andhra Pradesh. I have changed my name as NIKITA JAIN (New Name) W/o. DILIP KUMAR JAIN. Hereafter my name is known as NIKITA JAIN (New Name) W/o. DILIP KUMAR JAIN.

గర్భిణీ, బాలింతలకు అవగాహన

విశాలాంధ్ర-తిరువూరు: పెద్దవరంలో అంగన్వాడి కేంద్రంలో శనివారం స్వస్థనారి సశక్తు పరివార్ అభియాన్ సు పోషిత భారత సక్షనం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలు అంగన్వాడిలో ఇచ్చే పోషకాహారం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహార పదార్థాలు తయారీ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవరం సర్పంచ్ గద్దె అప్పారావు, రాజు గూడెం పిహెచ్సి, వైద్య అధికారి, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పక్కాడ్రైన్ల నిర్మాణానికి అంచనాలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఆర్.డబ్ల్యు.ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. సోమశేఖర్ శ్రీనివాసులు (మచిలీపట్నం), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి సత్యనారాయణ (గుడివాడ), అసిస్టెంట్ ఇంజనీర్ కె ఎస్ ఆర్ ప్రసాద్ (మొవ్వ), డిప్యూటీ ఎంపీడీవో ఎ.ఎస్.కె పరమాత్మ పక్కా డ్రైనుల నిర్మాణానికి అగ్రహార ప్రాంతాల్లోనే రహదారులను పరిశీలించి వీటికి అవసరమైన కొలతలు తీయాల్సిందిగా సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులకుఆదేశాలుజారీ చేశారు. ఈ డ్రైనుల ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు సమర్పించి వారి సూచనల మేరకు అంచనాలు తయారు చేయడానికి అధికారులు సమయత్తమవుతున్నారు. ఇంజనీరింగ్ అధికారుల ఆదేశాలతో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రదీప్ (మొవ్వ), నరేష్(భట్ల పెనుమర్రు),ప్రవీణ్(కొమరవోలు) లెవెల్స్(కొలతలు) తీశారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఆంజనేయ స్వామి గుడి దాక 337 మీటర్లు , బార్లపూడి రోడ్ లోని చర్చి దగ్గర నుంచి పంచాయతీ కార్యాలయం వరకు 116 మీటర్లు, శ్రీ సిద్దేంద్ర యోగిమందిరంఎదురు(వై కే డి బజారు) బజారు పెదసనగల్లు రోడ్డు వరకు 526 మీటర్లు, సిద్దేంద్ర యోగి మందిరం నుంచి శివాలయం, శీతల యంత్రం మీదుగా పెదసనగల్లు రోడ్డువరకు440 మీటర్లు కలసి 1,419 మీటర్లు లెవెల్స్(కొలతలు) తీసి అధికారులకు అందజేశారు.

వారసత్వసంపద గ్రామంగా ..

విశాలాంధ్ర, కూచిపూడి: కూచిపూడిని వారసత్వ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ డికె బాలాజీ ఆదేశాల మేరకు అధికారులు పర్యవేక్షణ ప్రారంభమైంది. దీనిలో భాగంగా పర్యాటక శాఖ కన్సల్టెంట్లైన సాహితి, శివ, ఇర్ఫాన్ (విజయవాడ) బృందం గ్రామానికి విచ్చేసి నిర్వహించాల్సిన అభివృద్ధి పనులపై సమాచారం సేకరించారు. అదేవిధంగా ఎంపీడీవో డి సుహాసిని సైతం పంచాయతీ అధికారులు, అధికారుల నేతలతో కలిసి వారసత్వ సంపద ప్రాంతాలను పరిశీలించారు. పర్యాటక శాఖ అధికారులు ప్రభుత్వం కేటాయించిన నిధులతో సుందరీకరణ కోసం అంచనాలు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నివేదికలను కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కేబాలాజీకి అందించారు.

విద్యార్థినులకు గ్రామీణ కృషి అనుభవ పై అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని కృషి విజ్ఞాన కేంద్రం ను శనివారం విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. శివనారాయణ, సహ పరిశోధనా సంచాలకులు డా. దుర్గా ప్రసాద్ సందర్శించారు. ఘంటసాలలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం యొక్క ప్రణాళిక విధానాలను, ఆచరించాల్సిన మెళకువలను వివరించారు. కేవికే లో ప్రస్తుతం సేంద్రీయ వ్యవసాయ విధానంలో వరి సాగుచేస్తున్న పొలాన్ని సందర్శించారు. మూడవ శనివారం పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కేవికే ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణంలోని 2 వ వార్డు కు చెందిన టిడిపి కార్యకర్త భట్ల. అమృత రావు 63 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారి కుటుంబాన్ని శనివారం పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శించి రూ.11 వేలు నగదు మరియు రెండు నెలల నిత్యావసర పచారీ సరుకులు, పండ్లను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు శ్యామలయ్య,వీణం. శ్రీనివాస్, సేనాపతి అజయ్ కుమార్, పిచ్చుక విజయ్ కుమార్, పట్టిసపు. పవన్ కుమార్, పేరక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతులు

విశాలాంధ్ర-చల్లపల్లి : "అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025"ను పురస్కరించుకొని, "వికసిత భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర" అనే అంశంపై రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ, సహకార శాఖ, కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో మంగళాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన విజేతలకు వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద బహుమతులు ప్రదానం చేశారు. పిఏసిఎస్ చైర్పర్సన్ పరుచూరి వెంకటేశ్వర రావు, అవనిగడ్డ సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి డి. నాగమల్లేశ్వర రావు చేతుల మీదుగా వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులు పి ధాత్రిశ్రీ (ప్రథమ), ఎమ్. గీతిక (ద్వితీయ), పి నందిని (తృతీయ) లకు సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ పర్సన్స్ గోరిపర్తి వెంకటేశ్వరరావు, నిడమానూరి జగన్మోహన రావు, సంఘ సిఇవో చంద్ర రవికుమార్, సంఘ సబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర -కూచిపూడి: మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్ కు పదివేల రూపాయల విలువ చేసే రెండు బోర్డుల(పేర్లు రాయడంతో సహా)ను గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయ లక్ష్మి అమరబాలేశ్వరరావు(పాఠశాల పూర్వ విద్యార్థి) దంపతులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చొరవతో శనివారం బహుకరించారు. సర్పంచ్.దంపతులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు బండారు మాణిక్యాలరావు, లంకపల్లి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ కవిత, మండల టిడిపి కార్యదర్శి వీరంకి తులసీదాస్, టిడిపి సీనియర్ నాయకుడు పామర్తి శివకుమార్, ఉపాధ్యాయేతరసిబ్బంది అభినందించారు.

అపార్ఐడిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పమిడిముక్కల: అపార్ ఐడి విద్యార్థి జీవితాంతం కొనసాగే స్థిరమైన సంఖ్య ని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి ఉష అన్నారు.మేడూరు 3 అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసోత్సవాలు లో భాగంగా సమన్వయ చర్యలు మరియు డిజిటల్ లాకర్ పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఏకీకృత వ్యవస్థ సులభమైన బదిలీ డిజిలాకర్ ఏబిసి పోర్టల్ ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పివి రమాదేవి ఆశావర్కర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'స్వస్థ్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్'లో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర, కూచిపూడి : స్వస్థ్.నారీసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం మొవ్వ పి.హెచ్.సి పరిధిలోని కోసూరు గ్రామ పంచాయతీలోని సచివాలయ కార్యాలయం వద్ద సర్పంచ్ పెనుమూడి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై వారికి సూచనలు తెలియజేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులనుకోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రామకృష్ణ, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఎం భగవాన్, పంచాయతీ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, సూపర్వైజర్ బి విజయ కుమార్, పీ.హెచ్.ఎన్. డి శ్రీలక్ష్మి, సచివాలయ సి.హెచ్. ఓ.లు కె దివ్య, కె దీపిక, జి స్వీటీ, కమల, నీలిమ,యశ్విత, 104 డీఈవో శివలీల,వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 146 మంది రోగులను పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఆర్చరీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-పమిడిముక్కల: పమిడిముక్కల ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా ఆర్చరీ జట్టు కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు యలమంచిలి దుర్గా భవాని తెలిపారు.ఈ సందర్భంగా పిడి ఈ.వి.నారాయణ మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన విజయవాడ వోల్గా అకాడమీ,కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలో యు14,యు17,యు19 విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.వీరు అక్టోబరు 7,8,9 తేదిలలో విశాఖపట్నం జిల్లా పాడేరులో జరుగు రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.కాగ పాఠశాల లో గ్రామీణ క్రీడలు కబడ్డీ, కోకో, టెన్నికాయిట్, ఫుట్ బాల్, వాలీబాల్, తదితర ఆటలు ఆడించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఓట్లపై సమగ్రసర్వే చేయాలి : తహశీల్దార్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలం లోని బూత్ లెవెల్ ఆఫీసర్స్ లతో పెదపారుపూడి తహసిల్దార్ తన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బిఎల్ఓలతో మాట్లాడుతూ 2002 సంవత్సరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) జరిగిన ఓటర్ లిస్ట్ ఆధారంగా ఓటర్ అనే వ్యక్తి ఎన్నో నెంబర్ పోలింగ్ బూత్ లో ఉన్నారో, 2025లో ఓటర్ అనే వ్యక్తి ఎన్నో నెంబర్ పోలింగ్ బూత్ లిస్టులో ఉన్నారో పరిశీలన చేసి ఒక కుటుంబంలో ఉన్న ఓటర్లు అందరరు ఒకే పోలింగ్ బూతులో ఉండే విధంగా ప్రత్యేకంగా పరిశీలన చేయాలని బూత్ లెవెల్ అధికారులకు తహసిల్దార్ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటీ సుందర్ రావు, ఆర్ఐ శ్రీనివాసరావు, బిఎల్వోలు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా సమస్యాత్మకంగా అనాధీనం, సొసైటీలు, కండిషన్ పట్టాల భూ సమస్యలను పరిష్కరించడంపై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజా వేదికలో ఎమ్మెల్యే రాము గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల తహశీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నందివాడ మండలంలోని ఇలపర్రు, తమిరిశ, పోలుకొండ, రుద్రపాక గ్రామాల్లో భూ సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండల తాసిల్దారులు గురుమూర్తి, కిరణ్, లోకరాజు, పాల్గొన్నారు.

'స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర'లో కలెక్టర్ లక్ష్మీశా

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని భీమవరంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంట్లో ఎంతమంది అయితే కుటుంబ సభ్యులు ఉన్నారు, అన్ని మొక్కలు నాటితే కాలుష్యాన్ని నియంత్రించకోగలుగుతామని అన్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అద్భుతమైన కార్యక్రమం అని అన్నారు. అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- గ్రామీణప్రాంతాలలో అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి సాచం చేస్తున్న వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ హర్షం వ్యక్తంచేశారు. చొరంపూడి గ్రామ ఎస్టీ కాలనీ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి సిఎస్ ఆర్ నిధుల నుండి మంజూరైన రూ.2 లక్షల తాగునీటి పైపులైన్ల పనులకు శనివారం ఎమ్మెల్యే భూమి పూజచేసి పనులను ప్రారంభించారు.

గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-కూచిపూడి : పచ్చదనం(మొక్కలు)తో కళకళలాడినప్పుడే పర్యావరణపరిరక్షణ కొనసాగి గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉంటాయని ఎంపీడీవో దయ్యాల సుహాసిని పేర్కొన్నారు. ఆమె మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి అమర బాలేశ్వరరావుదంపతులు, హెచ్ఎం అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఈడే వీర హనుమాన్ గౌడ్, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వీరంకి తులసీదాసు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంపటి గోపాలకృష్ణ, పార్టీ నాయకులు పామర్తి శివకుమార్, ఓరుగంటి నాగరాజు, పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో బంగారు భవిష్యత్తు నాశనం : సీఐ ఈశ్వర

విశాలాంధ్ర-ఘంటసాల : మండల పరిధిలోని కొడాలి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ఫోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మత్తు పదార్థాల వినియోగం కలిగే నష్టాలు, తదితర అంశాలపై చల్లపల్లి సీఐ ఈశ్వరరావు శనివారం అవగాహన కల్పించారు. ఎస్సై కె.ప్రతాప్ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం పి.లక్ష్మీశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్టుల్లో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఆరుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్టుల్లో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికా లోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కె.చంద్రశేఖర్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్‌డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోత్స్న దేవి బోడపాటి, కెమికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.సుబ్బయ్య, హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్ మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ ఎండీ రహమాన్‌లు వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్టుల్లో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు ఆగస్టు 2025 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్టుల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మెట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆరుగురు ప్రొఫెసర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందించారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

విశాలాంధ్ర-మంగళగిరి : క్రమశిక్షణతో విద్యార్థులు విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునని నిర్మలా జూనియర్ కళాశాల డైరెక్టర్ వీవీ ప్రసాద్ అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలో గల వీజేపీ అండ్ డీఎల్‌బీ డిగ్రీ కళాశాలలో నిర్మల జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో 31 సంవత్సరాలుగా మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. వీజేపీ అండ్ డీఎల్‌బీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్, నిర్మల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ వి.సౌజన్య, విష్ణు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.మనోజ్ కుమార్, వి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జూనియర్ కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికలు అందజేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-తెనాలి : ప్రతినెల మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.సౌభాగ్యవాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ముఖ్యమన్నారు. ప్రాణ వాయువు, జల వనరులు సమృద్ధిగా లభించాలంటే ప్రతిఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. వైద్యశాల ఆవరణలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. నర్సింగ్ సూపరింటెండెంట్ కె.రాజేశ్వరి, గైనకాలజిస్ట్ డాక్టర్ నరేంద్ర సింగ్, పీడియాట్రీషియన్ డాక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

– ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భవిష్యత్తును నాశనం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఏపీ ఈగల్ చీఫ్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ అన్నారు. గుంటూరు చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐజీ ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఐజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుటకు ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి ఏపీలో గంజాయి సాగుపూర్తిగా అరికట్టడం జరిగిందన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సమాచారం ఉంటే ఈగల్ సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్, థ్రెడ్స్ ఐడీ @eagleap 1972, వాట్సాప్ నెంబర్ 8977781972కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈగల్ కార్యాచరణ, నవీకరణల కోసం ఈగల్ సామాజిక మాధ్యమాలను సబ్‌స్క్రైబ్, ఫాలో, లైక్, షేర్‌లతో అనుసరించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు గమనించిన వెంటనే 1972 కి సమాచారం అందించాలని, గంజాయి వాడకం మానవ సమాజానికి శత్రువు అనే విషయాన్ని ప్రతివిద్యార్థి గుర్తుంచుకోవాలన్నారు. అదనపు జూనియర్ సివిల్‌జడ్జి జగదీశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్య పట్ల బలమైన పునాది కలిగి ఉండి చదువు మీద దృష్టి పెట్టాలని సూచించారు. నియమాలు, చట్టాలు తెలుసు కొని వాటిని గౌరవించి అనుసరించాలన్నారు. ర్యాగింగ్, రోడ్డు భద్రతా తదితర అంశాలపై ప్రసంగించారు. సౌత్ డీఎస్పీ భానోదయ మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి ఒక వ్యక్తికే కాదు సమాజానికి, దేశానికి కూడా పెద్ద ముప్పు అని అన్నారు. నాగార్జునఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, డాక్టర్ ఎన్‌వీ శ్రీనివాసరావు, డాక్టర్ కె.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తులసి యోగీష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తులసి సీడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర అధ్యక్షులు తులసి యోగీష్ చంద్ర జన్మదిన వేడుకలు శనివారం అరండల్‌పేటలోని యోగి భవన్‌లో కార్యాలయ సిబ్బంది, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన వేడుకకు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, తోట రామకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, దాసరి వాసు, మిరియాల శ్రీనివాస్, బొక్కిసం శివరాం, దళవాయి సుబ్రహ్మణ్యం, పుచ్చకాయల ఆనంద్, సుప్రీమ్ సర్జికల్స్ జవహర్ తదితరులు హాజరై అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగీష్ మాట్లాడుతూ ఎంతో కాలంగా తమ సంస్థల్లో పనిచేస్తూ సంస్థలను ముందుకు నడిపిస్తున్న తులసి ఉద్యోగులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని, ఇందరి సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. దినదినా భివృద్ధి చెందుతున్న తులసి సంస్థలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తమ తోడ్పాటును అందించాలని కోరారు. లక్ష్మీశెట్టినాని, దేగల లక్ష్మీనారాయణ, పోలీస్‌అధికారుల సంఘం మనికే లక్ష్మయ్య, పసుపులేటి రమణయ్య, యర్రంశెట్టి సూరి, తిరుమలశెట్టి రమేష్, ఇర్రి కిరణ్, బేవర శ్రీరాములు, కనకం నరసింహారావు, తరుణ్, భజరంగ్ రామకృష్ణ, దుర్గాప్రసాద్, వైవీ సుబ్బారావు, పోలినేని సాంబశివరావు, తులసి గ్రూప్ సిబ్బంది తదితరులు యోగీష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలోని ముత్యాలంపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల నుంచి ఏకంగా 11 మంది ఉపాధ్యాయులు బదిలీపైవెళ్ళారు. వారిలో గుదిబండి శ్రీనివాసరెడ్డి, మోహన నాగేంద్రరావు, శ్యామ్ కుమారి, విజయ, బుల్లెమ్మ, దాసు, రాజ్యలక్ష్మి, హసీనా, భవానీ, వాసు, అజయ్‌కుమార్ ఉన్నారు. వీరంతా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాఠశాలలకు ఇటీవల బదిలీపై వెళ్ళారు. దాంతో తాజాగా అందరినీ ఒకే వేదికపైకి చేర్చిన ఊరి పెద్దలు, మిగిలిన ఉపాధ్యాయ బృందం కలిసి ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

ఆర్టీసీలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర-వినుకొండ : స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ జె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు శ్రమదానం చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. గ్యారేజ్ ఆవరణలో పలు రకాల మొక్కలు నాటి ఆహ్లాద వాతావరణం కల్పించారు. అలాగే బస్టాండ్ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాలేకుండా ఆయా ప్రాంతాలను శుభ్రపరిచి బస్టాండ్ ఆవరణలో ఉన్న కూల్ డ్రింక్ షాప్స్, కొబ్బరి బోండాల దుకాణాలు పరిశీలించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిబి ధనలక్ష్మి, డిఎం కార్యాలయ సిబ్బంది, గ్యారేజ్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హఠాన్మరణం

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని కేసానపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లూరు రామకృష్ణ(62) శనివారం మృతి చెందారు. పెరవలి ఉన్నత పాఠశాల నుంచి నాలుగు నెలల కితం బదిలీపై ఇక్కడకు వచ్చారు. నారాయణపురంలో నివాసం ఉంటున్నారు. ఇంటి వద్దనే హఠాత్తుగా మృతి చెందారు. దాంతో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. స్వస్థలంలో ఆదివారం ఆయనకు అంత్యక్రియలు జరుగుతాయని ఎస్టీయూ నేత చెట్టిపోగు ఏసురత్నం తెలిపారు.

రెజ్లింగ్ పోటీలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పల్నాడు జిల్లా అచ్చంపేటలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఈనెల 19న జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలలో గుంటూరు ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు అండర్-17, అండర్-19 పోటీలలో పాల్గొని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.హవీలా అన్నారు. పాఠశాలల్లో ప్రతి సంవత్సరం విద్యార్థులలో రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందే విధంగా కృషి చేస్తున్న పాఠశాల పీడీ శాంతకుమారిని అభినందించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొందే విధంగా సెలవుల్లో సైతం విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్న పాఠశాల పీడీని, ఉపాధ్యాయులను అభినందించారు.

ఓబీసీలకు 46 శాతం రిజర్వేషన్ల దిశగా కేంద్రం

విశాలాంధ్ర-మంగళగిరి: రాహుల్ గాంధీ దూకుడును ఎదుర్కొనే వ్యూహంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వం ఓబీసీలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించేందుకు కసరత్తు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు అన్నారు. శనివారం మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దిశగా ఢిల్లీలో ఇప్పటికే అడుగులు పడుతున్నాయని విశ్వసనీయ సమాచారం అందిందని తెలిపారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 42 శాతం రిజర్వేషన్లను చట్టసభలలో అమలు చేయాలని కోరు తున్నా, ఎన్డీఏ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఓబీసీలకు 46 శాతం రిజర్వేషన్లు అమలుచేయా లని సిద్ధమవుతోందన్నారు. జీఎస్టీ, త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, మహిళా రిజర్వేషన్లు, సీఏఏ వంటి పలు చారిత్రక నిర్ణయాలను విజయవంతంగా అమలు చేసిన బీజేపీ, మూడోసారి అధికారంలోకివచ్చిన తర్వాత ఓబీసీరిజర్వేషన్లను ప్రధాన అజెండాగా తీసుకున్నదని తెలిపారు. కుమ్మర క్రాంతి కుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, వీబీ భాస్కరబాబు, వాకా వెంకటేశ్వర రావు, చిప్పాడ చందు, కిరణ్, దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోషక మాసోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లింగంగుంట్ల, లగడపాడు గ్రామాలలో అంగన్‌వాడీ వన్ సెంటర్‌లో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీల్లో అందించే పోషకాహారాల గురించి వివరించారు. ఆకుకూరలు, గుడ్డు, పాలు తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని సూపర్‌వైజర్ పెద్దహిమాంబి అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రీస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీని బలపరచండి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలతో మమేకమవుతూ పార్టీ పటిష్టతపై దృష్టి సారించాలని ఐటీ మంత్రి నారా లోకేష్ యువనేత యరపతినేని నిఖిల్‌కు సూచించారు. ఎమ్మెల్యే యరపతినేని తనయుడు యువనేత నిఖిల్‌బాబు తన జన్మ దినాన్ని పురస్కరించుకొని ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్‌ను శని వారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు అందుకు న్నారు. ఈ సందర్భంగా నిఖిల్‌కు స్వీట్ తినిపించిన మంత్రి లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను యువనేత నిఖిల్ మంత్రి లోకేష్‌కు వివరించారు. నియోజకవర్గంలోని పిడుగురాళ్ల పట్టణంలో నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమం అద్భుతంగా జరిగిందని లోకేష్ అభినందించినట్లు నిఖిల్ తెలిపారు.

ద్విచక్ర వాహనాల పై ప్రత్యేక ధర, అమ్మకాలుతో ఫ్లిప్కార్ట్ బిగ్ బిలియన్ డేస్

విశాలాంధ్ర-గుంటూరు: భారతదేశపు స్వదేశీ ఇ- కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, తమ వార్షిక షాపింగ్ ఫెస్టివల్, ది బిగ్ బిలియన్ డేస్ కోసం సిద్ధమ వుతున్న వేళ, పెట్రోల్ మరియు ఎలక్ట్రిక్ వాహనాలలో విస్తృత ఎంపిక అవకాశాలను అందించటం ద్వారా భారతదేశ ద్విచక్ర వాహనాల కోసం షాపింగ్ చేసే విధానాన్ని మార్చడానికి సిద్ధంగా ఉందని ఫ్లిప్కార్ట్ ఎలక్ట్రానిక్స్ విభాగ ప్రతినిధి సుజిత్ అగాషే తెలిపారు. పండుగ సీజన్ ప్రారంభంకావడంతో, వైవిధ్యం, స్థోమత, నమ్మకం, 24 గంటలూ కస్టమర్ మద్దతు కలయికను అందించడం ద్వారా ద్విచక్ర వాహనాలకు ఇష్టమైన గమ్యస్థానంగా తనస్థానాన్ని ఫ్లిప్కార్ట్ బలోపేతం చేస్తోం దన్నారు. ఈ ప్లాట్ఫామ్లో కమ్యూటర్లు, పనితీరు, ప్రీమి యం బైక్ల నుండి అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లు, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విస్తృత పోర్ట్ ఫోలియో వుంది. వీటిలో హీరో, టీవీఎస్, బజాజ్, సుజుకి, టీవీఎస్ ఐక్యూబ్, చేతక్, ఏథర్, వీడా, ఓలా& ఆంపియర్వంటి అనేకప్రముఖ బ్రాండ్లు ఉన్నాయ న్నారు. బిగ్ బిలియన్ డేస్ 2025లో జావా యెజ్డి, కెటిఎమ్ & ట్రయంఫ్లతో పాటు విభిన్న ప్రీమియం మోటార్సైకిల్ ఎంపిక అవకాశాలను అందించడంతో పాటుగా రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్సైకిల్స్ విడుదలలు కూడా జరుగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ రేటు సవరణలో భాగంగా 350 సీసీ కంటే తక్కువ ఉన్న ద్విచక్ర వాహనాలపై పన్నును 28 శాతం నుండి 18 శాతం కి తగ్గించడంతో, కస్టమర్లు ఇప్పుడు తమ కొనుగోళ్లపై విలువను పెంచుకునే అవకాశం ఉందన్నారు. సరైన సమయంలో చేసిన ఈ విధాన మార్పు ఫ్లిప్కార్ట్ యొక్క పండుగ డీల్స్, ఫైనాన్సింగ్ ఎంపికలతో సమలేఖనం చేయబడిందని తెలిపారు. ఎక్కువ మంది కస్టమర్లు కొనుగోళ్ల కోసం ఆన్లైన్ ప్లాట్ఫామ్ల వైపు మొగ్గు చూపుతున్నందున, ఫ్లిప్కార్ట్ ఈ మార్పును డిజిటల్గా ప్రారంభించబడిన, పారదర్శకతతో యాక్సెసిబిలిటీ, సౌల భ్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమగ్రమైన ఆన్ రోడ్ ధర నిర్ణయం, డిజిటల్ బీమా మరియు ఫైనాన్సింగ్ ఎంపికలతో, ఫ్లిప్కార్ట్ కస్టమర్లు తగిన సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకునేలా అధికారం కల్పిస్తోందని చెప్పారు.

పూత, కాయ దశకు పత్తి

విశాలాంధ్ర-తాడికొండ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పత్తి పంట పూత, కాయ దశకు చేరింది. మండలంలో ఎక్కువగా నల్ల రేగడి భూమి ఉండటంతో రైతులు పత్తి పంటను సాగు చేసేందుక ఆసక్తి కనబరు స్తున్నారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా 14,830 ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూ లంగా ఉండటంతో పంట బాగా పెరిగింది. పచ్చదనాన్ని సంతరించు కుంది. చీడ, పీడ తెగులు లేకుంటే ఎకరాకు 15 క్వింటాల నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. పంట ఆశాజనకంగా ఉంది.

వీవీఐటీయూలో కెరీర్ సంసిద్ధత ప్రణాళికపై సదస్సు

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని నంబూరులో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నే షనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీలో విద్యార్థులకు కెరీర్ ఎంపిక, పరిశ్రమలకు అవసరమైన నైపు ణ్యాలు, అనుభవాలు, వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన దశలను వివరిస్తూ టెలికాం రంగంలో అగ్రగామి సంస్థ స్పైడ్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ కురుహురిచే కెరీర్ సంసిద్ధత, ప్రణాళిక గురించి ఇండస్ట్రీ ఎక్స్పర్ట్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్త వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలలో రాణించా లంటే కమ్యూనికేషన్, విలువలతో కూడిన విద్య, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కోర్ విభాగాలైన ఈఈఈ, సివిల్, మెకానికల్ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు రానున్నాయని, వాటికి తగ్గట్లు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో సన్నద్ధం కావాలని అన్నారు. నూతనజ్ఞానం, నైపుణ్యాలను పెంపొదించుకోవడం వలన సామర్థ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు విద్యార్థులను ఏవిధంగా సనద్ధం చేయాలన్న అంశంపై కోర్ విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. వీవీఐటీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కోడాలి రాంబాబు వెంకటరమణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, ప్లేస్మెంట్స్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ అద్దంకి, ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆఫీసర్ డాక్టర్ యు.మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు జరపాలి

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని కి బీసీ నేతలు వినతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంస్థ లలో 50శాతం రిజర్వేషన్ అమలు జరపా లని కోరుతూ గుంటూరు పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్య లో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్, బీసీ నాయకులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భ ంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానా లను అమలు చేయాలని, అనాదిగా ఆధిపత్య పెత్తందారి సమాజంలో అణచివేత-పీడన-దోపిడీలకు గురవుతూ, అన్నిరంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలెనే ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఏడాదిన్నర గడు స్తున్నా, ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అలాగే చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలు-నామినేటెడ్ పద వులు-నామినేషన్ వర్క్ లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేసి ఉన్నారన్నారు. వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీ-ఎస్టీలకు వలెనే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో 42శాతం రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుకుంటున్నదన్నారు. ఏప్రిల్తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్న వేళ, మూడునెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తా మని ఎలక్షన్ కమిషన్ అంటున్నదన్నారు. కానీ ఇంతవరకు రాష్ట్రంలో కుల గణనను సమగ్రంగా నిర్వహించకుండా, స్థానిక ప్రాదే శిక నియోజకవర్గాల విభజన పూర్తి చేయ కుండా, బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వే షన్లు ఎలా నిర్వహిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏప్రిల్ తరువాత ఆరు నెలల లోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు జరిపే వీలున్నందున, ఈ లోపే రాష్ట్ర వ్యాప్తంగా కులగణన జరిపి,ప్రాదేశిక నియో జక వర్గాల విభజన పూర్తి చేసి, బీసీలకు 50శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించి రాష్ట్రం దృష్టికి బీసీ సమస్యను తీసుకెళ్లి తగిన న్యాయం చేప స్తానని తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమ ల్లేశ్వరరావు, రామకృష్ణ, దొంత బ్రహ్మం, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో పారి శుధ్య కార్మికుల కష్టం తెలుసుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్ర బాబు అని, అందుకే వారి సంక్షేమం కోసం అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటు న్నామని ప్రభుత్వ చీఫ్విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనే యులు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వారిని గాలికి వదిలేశా రని, కనీసం మాస్క్, గ్లౌజ్ కూడా ఇవ్వలేదన్నారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పారిశుద్ధ్య కార్మికుల్లో శాశ్వత ఉద్యోగులకు రూ.కోటి బీమా, రూ. పది లక్షల జీవిత బీమా, 33 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు,ఔషధాలు అందిస్తున్నామన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా వారికిబట్టలు, మాస్కులు, గ్లౌజులు అందించాలని నిర్ణయించాం. త్వరలోనే అందిస్తామన్నారు.ఆస్పత్రి ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగానే పారిశుద్ధ్య కార్మి కుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాగశ్రీను రాయల్ మేడం రమేష్, బొంకూరి రోశయ్య, పెమ్మసాని నాగేశ్వర రావు, షమీంఖాన్, పి దాసయ్య, వై.కోటేశ్వరరావు, మున్సిపల్ సానిటరీ అధికారి ఎస్కే ఇస్మాయిల్, ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

వరికెపూడిశెలను పూర్తి చేస్తాం : వరికెపూడిశెల ప్రాజెక్టుకు 1925కోట్లు ఇచ్చిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చీఫ్విప్ జీవీ కచ్చితంగా రానున్న రోజుల్లో అది పూర్తి చేస్తామ న్నారు. పర్యావరణ అనుమతు లకు కట్టాల్సిన డబ్బు కూడా చెల్లిస్తామన్న జీవీ ఆ ప్రాజెక్టుకు పైసా డబ్బులు తేలేని, ఇటుక కూడా పెట్టని బొల్లా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

బొల్లా విషప్రచా రాలపై పరువునష్టం దావా : మాజీ ఎమ్మెల్యే బొల్లా ఇంకా అదుపు తప్పితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మని, పరువు నష్టం దావా కూడా వెయ్యాల్సి ఉంటుందని హెచ్చ రించారు. రోజురోజుకీ దిగజారి అసత్యప్రచారాలు చేస్తు న్నారని, ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వినుకొండలో జరిగిన అభివృద్ధి గురించి ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజల స్వచ్ఛంద సహకారంతోనే ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతుందని, ముఖ్య మంత్రి చంద్రబాబు చేపట్టే ప్రతి కార్యక్రమం, ఆయన ప్రతి ఆలోచన వెనుకా ఎంతో దూర దృష్టి, నిబద్ధత ఉంటాయని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లా రావు చెప్పారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శని వారం ఆయన పట్టణంలోని 10వ వార్డు (గుర్రాలచావిడి)లో చేపట్టిన స్వచ్ఛ చిలకలూరి పేట కార్యక్రమంలో పాల్గొని, స్థానిక ప్రైవేట్ పాఠశా లలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. రోడ్లపై ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులతో కలిసి తొలగించిన ప్రత్తిపాటి అనం తరం వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తదనంతరం 9వ వార్డులో మెడికల్ క్యాంపు ప్రారంభించి, స్థానిక విలేజ్ హెల్త్ క్లినిక్ ను పరిశీలించి ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై సిబ్బందిని ప్రశ్నించిన ప్రత్తిపాటి, మున్సిపల్ కార్మికులకు హెల్త్ కిట్లు పంపిణీ చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకొచ్చి, తద్వారా సమాజాన్ని, రాష్ట్రాన్ని హెల్దీ సొసైటీగా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. వైద్యశిబిరం ఏర్పాటుచేసిన స్థానిక వైద్యురాలు శ్రీమతి నాగలక్ష్మి, ఇతర సిబ్బందిని ప్రత్తిపాటి పేరుపేరునా అభినందిం చారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫాని, తదితరులు పాల్గొన్నారు.

బీహార్ ఓటు పరిణామాలు

ప్రజాస్వామ్యానికి విరుద్ధం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుంటూరు : బీహార్లో జరుగుతున్న ఓటు పరిణామాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఎం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు విమర్శిం చారు. శనివారం గుంటూరు సీపీఎం కార్యాలయ ంలో అంబేద్కర్ జాషువా పులేపెరియార్ లిట రేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవి, జర్నలిస్ట్ బి.విల్సన్ అధ్యక్షతన జరిగిన భారత రాజ్యాంగం, ఎన్నికల కమిషన్, ఓటు పరిణామాలు అంశంపై సభ జరి గిం ది. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బీహార్లో జరుగుతున్న ఓటర్లజాబితాలో జరుగుతున్నా అక్రమాలు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతమన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేకచర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో పోరా ఉప్పల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, అంబేద్కరిస్ట్ ఎస్.ప్రకాష్, చారు వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్ భీమ్ సేనా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సహకరించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : గాంధీజీ కలలు కన్న పరి శుభ్ర గ్రామాలుగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావు లూరి ఉమాదేవి అన్నారు. మండలంలోని త్రిపురాపురం, ములకలూరు, లింగ మ్మపల్లె, నాగిరెడ్డిపల్లె, చింతలచెరువు తదితర గ్రామాలలో శనివారం స్వచ్ఛత హీసేవా కార్యక్రమంపై అవగా హన, విద్యార్థులచే ర్యాలీలు, చెట్లు నాటడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ంధ్రా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులయ్యి విజయ వంతం చేయాలని కోరారు.డిప్యూటీ ఎంపీడీవో సత్యనారా యణ, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బ రామయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన కొల్లా హేమంత్ కుమార్ గారి భార్య మొక్కపాటి రాధిక ప్రియదర్శిని గారి సూచనమేరకు యావ న్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు ది.30-03-2011న విక్రయ దస్తావేజు నెం.1422/2011యస్.ఆర్.ఓ.కొరిటెపాడు ద్వారా పొన్నమాడి వెంకట గోపాల కృష్ణ మూర్తి గారి వద్ద నుండి క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.3734/1997 యస్.ఆర్.ఓ.గుంటూరు గల దస్తావేజు హౌసింగ్ బోర్డు కాలనీ నుండి నల్లపాడు వెళ్ళుచున్నప్పుడు పోయినదని, దొరికి యుండ లేదని, దొరికిన వారు తెలియజేయ్యగలరు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15రోజుల లోగా నాకు లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. గడువులోగా ఎట్టి క్లయిములు రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు:గుంటూరు డి., కొరిటెపాడు సబ్.డి., యిలాకా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో పాత టౌన్ సర్వే కానబడుచుండెని గుంటూరు సిటి, గుజ్జనగుండ్ల ఏరియా నందలి ఉద్యోగనగర్ నందు కొరిటెపాడు గ్రామం తాలూకు డి.నెం. 253/బి & సి, 259/బి.సి & డి, 260/ఎ & బి, 274/ఎ,బి,సి,డిస్టు మించుమనబడె నెం.70వ ప్లాటు, చ.గ.266లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు:తూర్పు:** ప్లాను దాఖలా నెం.116వ ప్లాటు స్థలము హద్దు.అ.40లు, **దక్షిణం:** ప్లాను దాఖలా నెం.71వ ప్లాటు స్థలము హద్దు.అ.60లు, **పడమర:** ప్లాను దాఖలా అ.33లు వెడల్పు గల రోడ్ హద్దు అ.40లు, **ఉత్తరం:** ప్లాను దాఖలా నెం. 69వ ప్లాటు స్థలము హద్దు అ.60లు.

కె.యస్.యం. కిషోర్, అడ్వకేట్

3వ లైను, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. సెల్: 9848570106

వక్ఫ్ చట్టంపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం: షేక్.లాల్ వజీర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వక్ఫ్‌బోర్డ్ చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్.లాల్ వజీర్ అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో నెలకొన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకుని వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టంను జేపీసీ దృష్టికి వెళ్ళేలా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేశారని కొనియాడారు. అయితే జేపీసీ కొన్ని అసమంజస సవరణలను తొలగించగా సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందని పేర్కొన్నారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిం యేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని, అలాగే రాష్ట్ర వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటే ఎక్కువ ఉండకూడదని స్పష్టంచేశారు. వీలయినంత వరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈఓగా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని లాల్ వజీర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో కెఎంఆ హుస్సేన్, షేక్.చిన్న బాజీ, బాజీ మాస్టార్, షేక్.జాన్ సైదా తదితరులు పాల్గొన్నారు.

అమరావతి నుంచి మంగళగిరికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి

విశాలాంధ్ర-అమరావతి : మంగళగిరి డిపో నుంచి అమరావతికి గతంలో ఆర్టీసీ బస్సులు నడపడంతో ప్రయాణికులకు రాజధాని ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేదని ప్రయాణికులు వాపోతు న్నారు. రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతినడం వలన ఆర్టీసీ బస్సులు నిలిపివేయడంతో అమరావతి, తుళ్లూరు, తాడి కొండ మండలాలకు చెందిన ప్రజలు ఎన్నార్ఐ, ఎయిమ్స్ హాస్పటల్స్‌కు వెళ్లే రోగులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. శరన్నవరాత్రులసందర్భంగా ప్రముఖ యాత్ర స్థలాలైన ఇటు అమరావతి అటు మంగళగిరి దేవాలయాలను సందర్శించాలంటే అమరావతి నుంచి గుంటూరు నుంచి మంగళగిరి ప్రయాణం చేయాలంటే తీవ్రమైన అలసత్వంతో కూడిన ప్రయాణమని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆర్ అండ్ బీ రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-తాడేపల్లి : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదామని పర్యావరణాన్ని కాపాడుకుందామని మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. శనివారం తాడేపల్లి కొత్తూరులోని బకింగ్ హామ్ కెనాల్ కాలవ వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఇతర నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీస్ డి.రవికుమార్, షేక్ గౌసియా, టీడీపీ నాయకులు దారా దాసు, దానబోయిన సుందరరావు యాదవ్, మేకా పుల్లారెడ్డి, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, ఒలేటి రాము, కేశి వెంకటేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, తాడిబోయిన భాస్కర్, తాడిబోయిన గోపి,కృష్ణవేణి, లావణ్య, రాఘవులు, హరికృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సవాలుగా మారిన 'అల్జీమర్స్'

- ఐఎస్ఏ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అల్జీమర్స్ వ్యాధి గురించి అవగాహన పెంచుకోవటానికి..అపోహలను తొలగించటానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న 'వరల్డ్ అల్జీమర్స్ డే' జరుపుకుంటారు. ఈ మేరకు శనివారం లలిత హాస్పిటల్ ప్రాంగణం నందు డాక్టర్ విజయ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి మూడు సెకండ్లకు ఒకరు అల్జీమర్స్ వ్యాధి బారినపడుతు న్నారని, అల్జీమర్స్ నేడు ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిందని లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ న్యూరాలజీ విభాగాధిపతి, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.విజయ అన్నారు. భారతదేశంలో 60 సంవత్సరాల పైబడిన వారిలో సుమారు 7.4 శాతం అంటే దాదాపు 88 లక్షల మంది డిమె న్షియాతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి 2030 నాటికి రెండింతలు, 2050 నాటికి మూడింతలు అవుతుందని గణాంకాలు చెబుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ బ్రెయిన్ ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. చదవటం, పజిల్స్, ఆటలు, కొత్త విషయాలు నేర్చుకోవటం ద్వారా మెదడుకు వ్యాయామం ఇవ్వటం, కుటుంబం, స్నేహితులతో సమాజంలో కలిసిపోవటం, ప్రతిరోజు తగినంత నిద్రపోవటం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవటం వంటి నివారణ మార్గాలు పాటించటం ద్వారా డిమెన్షియం మాత్రమే కాకుండా పక్షవాతం, అనేక మెదడుకు సంబంధించిన వ్యాధుల బారినపడకుండా బయటపడొచ్చన్నారు. సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ వీరమ్మ డిమెన్షియా లక్షణాలు తెలియజేశారు. డాక్టర్ రేష్మ రిస్క్ ఫ్యాక్టర్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా పేషంట్లు, ప్రజలు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషా కిరణ్, డాక్టర్ అజ్మా, డాక్టర్ అజయ్, డాక్టర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'మతిమరుపు, మానసిక వత్తిడిల'పై ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ గత పద్దెనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఈ ఆదివారం ఉదయం 11 గంటలకు 'మతి మరుపు, మానసిక వత్తిడిల నుండి బయట పడటం ఎలా ?' అన్న అంశంపై ఆరోగ్య సభ ఏర్పాటు చేయబడిందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె.సురేష్ కుమార్ ప్రధాన వక్తగా పాల్గొని జ్ఞాపక శక్తి కోల్పోతున్న పెద్దవారికి, వారి కుటుంబ సభ్యులకు తగు సూచనలు, చికిత్సల గురించి తెలియజేస్తారు. అదేవిధంగా టెన్షన్, వత్తిడి ఆందోళనల నుండి బయటపడే మార్గాలను గురించి కూడా తెలియజేస్తారని, ఈ ఆరోగ్య సభకు హాజరుకావాలని కొండా శివరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛతాహి సేవా-స్వచ్ఛ ఉత్సవ్‌లో వైద్య శిబిరం

విశాలాంధ్ర-పొన్నూరు : స్వచ్ఛతాహి సేవా 2025-స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పొన్నూరు పురపాలక సంఘంలో సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరం స్థానిక నిడుబ్రోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ప్రారంభించారు. ప్రజారోగ్య సిబ్బంది సేవలను గుర్తించి, వారి ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు సఫాయి సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ప్రజారోగ్య సిబ్బంది సమాజానికి వెన్నెముక వంటివారు. వారు తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ శిబిరం వారి సేవలకు కృతజ్ఞతగా చిన్నపాటి సహాయం మాత్రమే అని అన్నారు. ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం నిర్ధారణ పరీక్షలు మొదలైనవి నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం, అంటువ్యాధుల నివారణ గురించి వైద్యులు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు పూర్వ వైభవం తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగు పర్చేందుకు, వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. మంగళగిరి రాజీవ్ గృహకల్ప రోడ్డులోని కమ్యూనిటీ హాల్లో శనివారం నిర్వహించిన చేనేత స్కాల్ క్లస్టర్ అవగాహన సదస్సులో నందం అబద్దయ్య మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం సబ్సిడీతో మగ్గాలు, దాబీలు వంటి పరికరాలను పొందాలని సూచించారు. కొత్త డిజైన్ల అభివృద్ధి కోసం క్లస్టర్‌లో డిజైనర్‌ను నియమించారని, ఈ అవకాశాన్ని కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. మంగళగిరి క్లస్టర్‌కు రూ.97.54 లక్షలు మంజూరు కాగా, మొదటి విడతగా రూ.33.37 లక్షలు విడుదలైనట్లు తెలిపారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన చేనేత నాయకుడు గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం చేనేతకు పూర్వ వైభవం తీసుకురావాలని కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సిహెచ్. సాయి ప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, అధికారులు రాజవర్ధన్, శ్రీధర్ రాఘవరావు, ఉమామహేశ్వరరావు, వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి ఢిల్లీ రావు తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వార్ల శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కర్రెద్దుల రేఖ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీ బాల చాముండేశా దేవి అమ్మవారికి వివిధ రూపాలలో అవతారాలను స్థానిక దేవాలయ వేద పండితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మెప్మాకు స్కోచ్ ప్లాటినం అవార్డు

- ఢిల్లీలో అందుకున్న మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా విశిష్ట సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మెప్మాకు ప్రతిష్ఠాత్మక స్కోచ్ ప్లాటినం అవార్డును స్కోచ్ బృందం ప్రదానం చేసింది. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో ప్రఖ్యాత స్కోచ్ ప్లాటినం అవార్డును శనివారం స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్‌లో భాగంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ దయనందిక సమీక్షలు, మార్గదర్శకత్వంలో, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ పర్యవేక్షణలో మెప్మా సంస్థ 9 అవార్డులు పొందటం గర్వకారణం. ఈ సందర్భంగా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ఈ అవార్డు సాధించడంలో సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మెప్మా బృందం, పట్టణ స్వయం సహాయక సంఘాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు పట్టణ పేదరిక నిర్మూలన దిశగా సాగుతున్న మెప్మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ అభినందనీయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: యేసుతో సహవాసం గ్రూపు సభ్యులు "ప్రార్థించే పెదవులు కన్నా, సాయం చేసే చేతుల మిన్న" అనే మదర్ థెరిసా సూక్తిని ఆచరణలో నిజం చేస్తూ ఈరోజు పట్టణంలో పలువురికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని న్యాయవాది మాదాసు భాను ప్రసాద్ అన్నారు. పట్టణంలోని చీరాల రోడ్డులోని వెంగలరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నా మరియమ్మ, వెంకాయమ్మ అనే వృద్ధులైన అక్కా చెల్లెళ్లకు, చీరాల రోడ్లో నివాసముంటూ అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ ఖాదర్బీకి, మద్దినగరంలో మెదడుకు ఆపరేషన్ చేయించుకొని అనారోగ్యంతో బాధపడుతున్నా షేక్ అబ్దుల్లా, అబ్దుల్లా కుమార్తె రక్తంలో గడ్డలతో బాధపడు తున్న కుటుంబానికి ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం 23 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన యేసుతో సహవాసం గ్రూపు సభ్యులైన రూతు, మహిమ కుమారి దాతృత్వాన్ని న్యాయవాది భాను ప్రసాద్ కొనియాడారు. గ్రూపు సభ్యులను సేవా మార్గంలో నడిపిస్తున్న జాన్ వెస్లీని అదేవిధంగా స్థానిక పాస్టర్ ప్రసన్న బాబు ఇటువంటి సేవలను మరింత ఎక్కువగా చేసి అనార్తులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారుమంచి రవీంద్ర, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీపై నిర్మిస్తున్న షాపులను తొలగించాలి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక రత్నా టాకీస్ ఎదురుగా గల రైతు బజారుకు తూర్పు వైపున మునిసిపాలిటి నిర్మిస్తున్న షాపుల సముదాయాన్ని శనివారం ది.తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం సభ్యులు పరిశీలిం చారు. ఈ షాపులను మునిసిపల్ డ్రైనేజిని ఆక్రమించి మునిసిపాలిటి సుమారు పది షాపులు నిర్మిస్తున్నారు. డ్రైనేజీపై ఉన్న ఆక్రమణలు అన్ని తొలగించి మురుగు నీరు సాఫీగా ప్రవహించేటట్లు చూడవలసిన భాధ్యత మునిసి పాలి టిది. కాని వారే స్వయంగా కాలువపై షాపులు కడుతున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్య క్షులు దరిశి శివకోటేశ్వరరావు, సభ్యులు అబ్దుల్ ఆరిఫ్, సత్యనారాయణ, రావూరి శివశంకరరావు, నారాయణం, కమల్ కుమార్, రాజేష్, లక్కరాజు చిరంజీవి, సోమయ్య శాస్త్రీ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆర్వో ప్లాంట్ల నీటిని పరీక్షించాలి : కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రైవేట్ ఆర్.ఓ ప్లాంట్ల నీటిని పరీక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య అంశాలపై వైద్యశాఖ అధికారులు, నగరపాలక సంస్థల అధికారులు, మండల తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరపాలక సంస్థలు, పంచాయ తీలు సరఫరా చేస్తున్న తాగునీటి వనరులను పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏ మాత్రం అనుమానాలు ఉన్నా సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో కలుషితం ఉంటే అందుకు నగరపాలక సంస్థలు, పంచాయతీ అధికారులు బాధ్యత వహిస్తారని స్పష్టం చేశారు. ప్రైవేట్ సంస్థలు సరఫరా చేస్తున్న నీటిని తాగుతున్నామని చెప్పిన వ్యక్తులు కూడా అతిసార బాధితుల్లో ఉన్నారని, శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తనిఖీల్లో తెలియవచ్చిందని చెప్పారు. తాగు నీటి సరఫరాలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. తాగు నీటి పైపులు వద్ద లీకులు ఉండి కలుషితం అయ్యే అవకాశాలు ఉన్న ప్రదేశాలు గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఆశా, ఏ.ఎన్.ఎం లు పటిష్టంగా పనిచేయాలన్నారు. ఆశా, ఏ.ఎన్.ఎంలకు తెలియకుండా కేసులు వస్తే దానిని వారి వైఫల్యంగానే భావిస్తామని అన్నారు. అనారోగ్య లక్షణాలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల కంట్రోల్ రూమ్ 08963 2234014 కు తెలియజేయాలన్నారు.

సమన్వయ చర్యలు, డిజిటలీకరణపై అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక గ్రామ సచివాలయంలో శనివారం పోషణ్ మాహ్ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా సమన్వయ చర్యలు, డిజిటలీకరణపై అవగాహన కార్యక్రమం జరిగింది. అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకోవాలన్నారు. ఆధార్ కార్డు తీసుకున్న వెంటనే వైద్య సిబ్బందిచే అపార్ ఐడి నమోదు చేయించుకోవాలని అన్నారు. 3 సంవత్సరాల దాటిన ప్రతిబిడ్డకు అంగన్‌వాడీ కేంద్రంలో అపార్ ఐడి నమోదు చేయించుకోవాలన్నారు. పిల్లలు అందించవలసిన పోషకాహారము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు మొక్కలు జీవనాధారం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండలంలోని 16 పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ థీమ్ చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీడీఓ శివపార్వతి, నడింపాలెం, ప్రత్తిపాడు, మల్లాయపాలెం పంచాయతీలలో జరుగుతున్న మొక్కలు నాటడం, స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. నడింపాలెంలో నిర్వహించిన కార్యక్రమానికి గుంటూరు డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం షెడ్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పాత మల్లాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, మొక్కల నాటడం వలన ఉపయోగాలు తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీఓ ఆదాం షఫీ, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్స్ రాంబాబు, వినీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు జీవీఆర్‌కే మూర్తి, ఖాజా, ఈవిఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-మేడికొండూరు : మండలంలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న సివిక్స్ జూనియర్ లెక్చరర్ పోస్టుకు తాత్కాలిక ప్రాతిపదికన(గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి ఆసక్తి ఉన్న అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.బాలమోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఈ నెల 23వ తేదీ లోపు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూతో పాటు డెమో క్లాసులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు ఇచ్చిన అభ్యర్థులను ఎంపిక చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ వెల్లడించారు. సిరిపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంప్రదించాల్సిందిగా ప్రిన్సిపల్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా భావించాలి : మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భాధ్యతగా భావించాలని, ప్రజల్లో స్వచ్ఛత పట్ల అవగాహన కల్గించేందుకే ముఖ్యమంత్రి ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతన్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఎదుట సెంట్రల్ డివైడర్ పై మొక్కలు నాటడం, రోడ్ల స్వీపింగ్, స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో మంత్రి పెమ్మసాని, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి, ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపిటిఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, జిఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజిలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛతను తమ వ్యక్తిగత భాధ్యతగా భావించాలని, నిషేధిత ప్లాస్టిక్ ని యదేశ్చగా వినియోగించి డ్రైన్లలో వేయడం వలన వర్షాలకు డ్రైన్లు పొంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. మరి కొందరు డ్రైన్లను ఆక్రమణ చేయడం ద్వారా కూడా సమస్యగా ఉందన్నారు. గత ఏడాది కాలం నుండి పారిశుధ్య పర్యవేక్షణ కోసం కార్పొరేటర్లను, ప్రజారోగ్య అధికారులు, సిబ్బందికి సమన్వయం చేయడం వలన ఉత్తమ మార్పులు వచ్చాయన్నారు. త్వరలో నగరంలో మొక్కలు నిర్వహణ ద్వారా పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామన్నారు. మేయర్ మాట్లాడుతూ రానున్న కాలంలో నగరాన్ని స్వచ్ఛ, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తొలుత డివైడర్ లో మొక్కలు నాటి, పారిశుధ్య కార్మికులతో పాటు రోడ్ ని శుభ్రం చేసి, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఖాజావలి, జిఎంసి డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఏడిహెచ్ శాంతి, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లాలో గంజాయి మహమ్మారిని కూకటివేళ్ళతో పెకలించి, నిర్మూలించడానికి పటిష్ట ప్రణాళికలు రూపొందించామని, పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక పోలీస్ బృందాలను నియమించి, ఈగల్ టీంతో సమన్వయం చేసుకుంటూ గంజాయి విక్రయం, వినియోగం, సరఫరా చేసే వారిని కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గడిచిన రెండు రోజుల్లో నల్లపాడు పోలీసులు 1.23 కేజీల గంజాయి సీజ్ చేసి, 8 మంది వ్యక్తులను అరెస్ట్ చేశారని, తాడేపల్లి పోలీసులు 800 గ్రాముల గంజాయిని సీజ్ చేసి, 9 మందిని అరెస్ట్ చేశారని, లాలాపేట పోలీసులు 1.143 కేజీల గంజాయి సీజ్ చేసి, 5 మంది వ్యక్తులను అరెస్ట్ చేశారని చెప్పారు. గంజాయి కేసుల్లోని పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారి కదలికలు, వారు చేసే పనులు, వారి జీవన విధానం, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తూ ఎక్కడైనా ఏవైనా అనుమానాస్పద విషయాలు వారిలో కనిపిస్తే వెంటనే వారిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తరచుగా గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం, నూతన పీఐటీ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కూడా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. డ్రోన్‌కెమెరాల సహాయంతో మారుమూల ప్రాంతాలు, పాడు బడిన గృహాలు, ముళ్ళ పొదలు, జన సంచారం లేని ప్రదేశాల్లో డ్రోన్ బీట్‌తో ఆకస్మిక దాడులు నిర్వహించి, గంజాయి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కళలతోనే జాతి వైభవం

మోదుమూడి సుధాకర్

విశాలాంధ్ర-విజయవాడ: మన కళలు జాతి సంపదని వాటిని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని, కళలతోనే జాతి వైభవం వెలుగొందుతుందని ప్రముఖ గాత్ర సంగీత విద్యాంసుడు మోదుమూడి సుధాకర్ అన్నారు. శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమంలో భాగంగా శనివారం దుర్గాపురంలోని సమితి కార్యాలయం వేదికపై వేణు గాన, గాత్ర సంగీత కచేరీలు శ్రవణపేయంగా జరిగాయి. చారుగుండ్ల శ్రావణి వేణుగాన కచేరి, జొన్నలగడ్డ సాయి శ్రావణి ల గాత్ర సంగీత కచేరి వారి కృషికి దర్పణంగా నిలుస్తూ అభినందనలందుకుంటూ సాగాయి. వేణు గానకచేరి గంభీర నాటలో అమ్మ ఆనందదాయని తో ప్రారంభమై వరుసగా ఆరభిలో శ్రీ సకల గణాధిప, మాయా మాళవ గౌళలో దేవదేవ కలయమిదే, రాగ సుధారస, శ్రీకాంతి మతిం, అఖిలాండేశ్వరి, రేవతి రాగంలో థిల్లానా అంశాలను తనదైన శైలిలో శ్రావణి వాయించి వినిపించారు. స్వర కల్పనలో మనోధర్మంతో కూడిన తనదైన బాణీతో సాయి శ్రావణి మాధుర్యంగా పాడి వినిపించారు. రెండు కార్యక్రమాలకు కనేపల్లి సాయి శ్రీకర్, కె కె ఆదినారాయణశర్మ వయోలిన్, మృదంగం సహకారం అందించారు. సమితి కార్యదర్శి సివి రావు , ఉపాధ్యక్షురాలు చిట్టా రామలక్ష్మి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా ముందస్తు దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని మంచికల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ముందస్తు దసరా వేడుకలను పాఠశాల విద్యార్థు లతో కలిసి ఉపాధ్యాయులు జరుపుకున్నారు. మన సంస్కృతి సాంప్రదాయ దుస్తులలో వేడుకలలో పాల్గొన్న విద్యార్థులు పూలతో బతకమ్మను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు వీర వసంత కుమారి, సాయిభాస్కర్, అహమ్మద్ జానీ, పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగు 2025 దసరా నవ రాత్రి మహోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవాలు మొదటి రోజు సోమవారం భ్రమరాంబ అమ్మవారు బాలా త్రిపురసుందరీ దేవిగా భక్తులను అనుగ్రహిస్తారని ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనములు, పంచగవ్యప్రాశన, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, సువావరణార్చనలు జరుగునని సాయంత్రం 5 గంటల నుంచి శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షణ, తీర్థప్రసాదములు వినియోగము జరుగునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. శరన్నవరాత్రులలో దేవస్థాన యాగశాలలో రుద్రహోమం, చండీ హోమాలు జరుగునని దేవస్ధానము వారి టిక్కెట్ రూ.1500లు చెల్లించి ప్రత్యక్షముగా హోమములో భక్తులు పాల్గొను ఆవకాశము కలదని తెలిపారు. ఉభయదాతల పూజలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభించబడునని తెలిపారు. ఆలయానికి ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, దేవస్థానము, యాగశాలకు ప్రత్యేక పూల అలంకరణ, దేవస్థాన ఆర్చిగేటులో అమ్మవారి అలంకారంలో ప్రత్యేక విద్యుత్ కటౌట్ ఏర్పాటు, అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ, ఉచిత ప్రసాదము పంపిణీ, ప్రతి నిత్యము సాంస్కతిక కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5.30 గంటల నుంచి భజన కాలక్షేపము, కూచిపూడి నృత్యం శ్రీ కృష్ణరాయభారం నాటకం నుంచి పడకసీను, మోహినీ భస్మాసుర నాటకం నుంచి సీను తదితర పౌరాణిక నాటకాలు జరుగునని తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార కేంద్రాల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా హెచ్చరించారు. ఎంటీఎంసీ పరిధిలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పలు ఆహార కేంద్రాల్లో కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, ఇతర అధికారుల బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీంబాషా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీ పడటానికి వీలు లేదని, ఆహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత, నాణ్యతతో పాటు పారిశుధ్య ప్రమాణాలను పాటించాలన్నారు. ఆహారం నిల్వ చేసే విధానం, వంటశాలల శుభ్రత, వినియోగించే ముడి పదార్థాలు నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. పౌరులు ఎక్కడైనా హోటళ్లలో అపరిశుభ్రమైన పరిస్థితులు గమనించినట్లయితే కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కమిషనర్ అలీం బాషా కోరారు.

కాపులకు స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : కాపులకు నామినేటెడ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, కృష్ణాజిల్లాకు వంగవీటి రంగా పేరు పెట్టాలి,అలాగే వంగవీటి రాధా హోదాకు తగిన పదవిని ఇవ్వాలని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చల్లమల్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కాపులకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలో ఉంటే కమ్మవారికి వైసిపి అధికారంలో ఉంటే రెడ్లకు పదవులు కట్టబెడుతూ మిగతా కులాలకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేయడానికి కాపులను వాడుకుంటున్నారు, ఎన్నికల తర్వాత కూరలో కరేపాకుల విసిరేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాపులకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వడం లేదని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు 95 శాతం ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాపులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న పవన్ కళ్యాణ్ కాపులకు నామినేటెడ్ పదవులు విషయంలో చొరవ తీసుకుని కాపులకు న్యాయం చేయాలన్నారు. జనసేన ఎమ్మెల్యేలు మంత్రులు నామినేటెడ్ పదవుల విషయంలో కుటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. దుర్గగుడి చైర్మన్ పదవిని బాడిత శంకర్‌కు ఇవ్వాలన్నారు.కృష్ణాజిల్లాకు వంగవీటి రంగా పేరు పెట్టడంతో పాటు, టిడిపి పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన వంగవీటి రాధాకు ఆయన హోదాకు తగిన పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాపులను విస్మరిస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాపుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాపు జేఏసీ నేతలు చల్లమల్ల ప్రసాదరావు,అమ్మ శ్రీనివాస్ రావు,చందు భవన్నారాయణ, జానపాముల నాగబాబు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో 49 మంది ఎంపిక

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళా నందు 11 రకాల కంపెనీ ప్రతినిధులు పాల్గొనగా సుమారు 75 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. వీరికి నిర్వహించిన ఇంటర్వ్యూలలో మొత్తం 49 మందికి వివిధ కంపెనీ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామారావు, డి.ఎస్. డి.ఓ.డాక్టర్ పి.నరేష్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ మధు కుమార్, పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడమట వెంకటేశ్వరరావు,స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ వంగా.బాబు వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత యువకులు పాల్గొన్నారు

వృద్ధులకు భోజనం అందజేత

విశాలాంధ్ర - గుడివాడ : శనివారం స్థానిక మందపాడులోని నిరాశ్రయుల ఆశ్రమంలో పోలగాని ధనలక్ష్మి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజనం అందజేశారు. బిజెపి అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్కె) మాట్లాడుతూ పోలగాని ధనలక్ష్మి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, పేదవారికి ఆహారం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, పోలగాని నాగరాజు, కుంభం అయ్యప్ప, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

తాపీ ధర్మారావుకు నివాళ్ళు

విశాలాంధ్ర - గుడివాడ : ప్రముఖ అభ్యుదయ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తాపీ ధర్మారావు(తాతాజీ) 138వ జయంతిని సాహితీ స్రవంతి అధ్వర్యలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక అంజనేయపేటలోని సిఐటియు కార్యాలయంలో తాపీ ధర్మారావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ వేత్త లంక సురేంద్ర మాట్లాడుతూ సనాతన ధర్మంపై తిరుగుబాటు చేసిన తెలుగు యోధులలో తాతాజీ అగ్రగణ్యుడన్నారు. వర్ణవ్యవస్థను ఏర్పాటు చేసి సాటిమనిషిని హీనంగా చూసే నీచ సంస్కృతిని తన రచనల ద్వారా ఎండ గట్టి, ఆనాటి యువ తరాన్ని చైతన్య పరచిన ధీశాలి తాతాజీ. ఈ కార్యక్రమంలో స్రవంతి సభ్యులు కోటేశ్వరరావు, కిషోర్, వెంకటేశ్వరరావు, పీటరొ, గుప్తా, కొండ, శ్రీధర్, బసవేశ్వరరావు, వంశీ, తదితరులు, పాల్గొన్నారు.

గురజాడ జయంతి

విశాలాంధ్ర-తిరువూరు: జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల గురజాడ జయంతి సందర్భంగా శనివారం గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజం లో ఉన్న అనేక సమస్యల పై గళమెత్తిన అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అని దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ దేశభక్తి గేయాన్ని వ్రాసిన గొప్ప కవి గురజాడ అని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి సత్యనారాయణ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సమతా కన్వీనర్ ఎస్ ఉషారాణి, కో కన్వీనర్ జె ధనలక్ష్మి, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

విశాలాంధ్ర-తిరువూరు: రామన్నపాలెం గ్రామం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల పొలాలను శనివారం పరిశీలించడానికి రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయ్ కుమార్ రిటైర్డ్ ఐఏఎస్, అగ్రికల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయి ప్రసాద్ వాటర్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్. వరిలో సాగు చేస్తున్న వివిధ పంట, డ్రం సీడర్ పద్ధతితో వరి సాగును పరిశీలించడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను చూడడం జరిగింది. గ్రామంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు, మహిళా సంఘాల మహిళా రైతులు, మరియు పరిశీలించడానికి వచ్చిన బృందం ఎకాడమీ సిబ్బంది, ఐ సి ఆర్ పి లతో వాళ్లు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను సిబ్బందికి వాళ్ళ అనుభవాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయ్ కుమార్, అగ్రికల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్, వాటర్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయి ప్రసాద్, డి ఏ ఓ విజయ్ కుమారి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలి : డైరెక్టర్ పరసా భారతి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యార్థులు విద్యతోపాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని స్థానిక అమలేశ్వరి విద్యానికేతన్ హైస్కూల్ డైరెక్టర్ పరసా భారతి అన్నారు .దసరా పండుగ పర్వదినాలను పురస్కరించుకుని సెలవుల నేపథ్యంలో శనివారం అమలేశ్వరి విద్యానికేతన్ హైస్కూల్ ఆవరణలో దసరా పండుగ వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ పరసా భారతి మాట్లడుతూ నేటి సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్ల ఆకర్షణకు లోనై మన దేశ సంస్కృతి సంప్రదాయాలను విస్మరిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు .విద్యార్థులకు చదువుతోపాటు దేశ సంస్కృతి సంప్రదాయాలను ,వివిద మతాల పండుగల విశేషాలను తెలియపరిచేవిధంగా ఇటువంటి సంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పరసా త్రినాధ్ వెంకట కుటుంబరావు ,ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం : ప్రిన్స్‌పాల్ డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషిచేసి భావితరాల వారికి స్వచ్ఛమైన వాతవరణాన్ని అందిద్దామని బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్ పాల్ డాక్టర్ జగన్మోహనరావు అన్నారు .ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో బాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులతో మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రతపై బంటుమిల్లి గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహనకల్పిస్తూ నినాదాలుచేశారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్ పాల్ డాక్టర్ జగన్మోహనరావు పర్యావరణానికి జరుగు విపత్తుల గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన 10 సూత్రాల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కూడా ఉందన్నారు.ఈసారి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించుటకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.రాను రాను ప్రతి చోట ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ పేరుకుపోతుందని ముఖ్యంగా ప్లాస్టిక్ క్యారీ సంచులు ప్లాస్టిక్ కప్పులు వాడకం ఎక్కువ అవుతుందన్నారు. ముఖ్యంగా మనం మన ఇంటి నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అలవాటును మరల పాటించే విధంగా చిన్న మార్పు రావాలన్నారు.

నట సామ్రాట్ 101వ జయంతి

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లో శనివారం ప్రముఖ సినీ నటులు పద్మశ్రీ నట సామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 101 వ

జయంతి వేడుకలు నిర్వహించారు. కూచిపూడి మాజీఎంపీటీసీడాక్టర్ వద్లాది విష్ణువర్ధనరావుఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో అయ్యంకిఆనందరావు తో పాటు పలువురు అభిమానులు పాల్గొనగా వారి సమక్షంలో నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంపిణీ చేసి సినీ రంగానికి అక్కినేని చేసిన సేవలను స్మరించుకున్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలన్నీ వ్యవస్థాగత హత్యలే !

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విద్యార్థుల ఆత్మహత్యలన్నీ వ్యవస్థాగత హత్యలే అవుతాయని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు పిల్లి వాసు తెలిపారు "నేటి విద్యా విధానం - విద్యార్థుల ఆత్మహత్యలు" అనే అంశంపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) ఆధ్వర్యంలో సెమినార్ను పిడిఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను అధ్యక్షతన శనివారం గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన మాట్లాడుతూ ఎన్సీఆర్బి (నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో) నివేదికల ప్రకారం 2024లో 13,044 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారిలో 2,248 మంది పరీక్షల్లో ఫెయిల్ అయిన కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని, సాధారణ ఆత్మహత్యల రేటు కంటే విద్యార్థుల ఆత్మహత్యల రేటు 2 శాతం అధికంగా నమోదు అయిందని పేర్కొంది. పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ భాస్కర్ మాట్లాడుతూ విద్యను అత్యంత ఖరీదైన సరు కుగా మార్చి,కార్పొరేట్, విదేశీ శక్తులకు అప్పజెప్పు టకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తు న్నాయి. విద్యార్థుల్లో కుల,మత, ప్రాంతీయ విద్వేషా లను పెంచే విధంగా పాఠ్యాంశాలను మారుస్తు న్నారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నేతాజీ మాట్లాడుతూ "పిల్లల ఊహాశక్తికి రెక్కలు తొడిగి, సృజనాత్మకతను వెలికి తీసి ఆవిష్కరణలు సృష్టించే దుకు విద్యా బోధనలో అనేక ప్రయోగాలను చేస్తున్న, ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యను బోధిస్తున్న ఫిన్లాండ్ ను మన దేశం ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ప్రాపంచిక విషయాలు, సామాజిక స్పృహను కలిగిన ఆచరణాత్మకతతో కూడిన, పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించాలన్నారు. అలాగే విద్యలో శారీరక శ్రమకు, ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. అప్పుడే విద్యార్థుల ఆత్మహత్యలను నియ ంత్రించగలమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.మోహన్, జిల్లా కమిటీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి

సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి మరియు సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలి అని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి.మంజీరా అన్నారు. విజయవాడ మండలంలో ప్యూచర్ పాత ఇఎం స్కూల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథి గా పాల్గొన్న సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మాట్లాడుతూ ఫైనాన్సియల్ లిట్రేసీ, ఫైనాన్సియల్ ఇంక్లూషన్ పట్ల అవగాహనా కలిపించారు. విద్యార్థులందరూ ఆర్థిక క్రమశిక్షణ ని చిన్నతనం నుంచి అలవర్చుకోవాలి అని బ్యాంకులలో లభించే అనేక రకమైన సేవలు గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం కి హాజరైన ఇండియన్ బ్యాంకు మేనేజర్ పంకజ్ కుమార్ బ్యాంకింగ్ సెక్టర్స్ లో డబ్బులు వినియోగించడం, సేవింగ్స్ గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్యూచర్ పాత ఇఎం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వై. బాబురావు మాట్లాడుతూ సేవింగ్స్, విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ ఆషా మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ ఎం. ప్రశాంత్ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పిఎంఎస్ బివై, పిఎంజెజెబివై మీ తల్లిదండ్రులు అందరూ కూడా తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మరో ట్రైనర్ సిహెచ్ . చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలందరికీ విద్యార్థులందరికీ పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పుంజుకుంటున్న రియల్ ఎస్టేట్ రంగం

ప్రాపర్టీ షోలో బొర్రా రాధాకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయాలతో రాష్ట్రంలో రియల్ ఏస్టేట్ రంగం వేగంగా పుంజుకుంటుందని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా నియమితులైన బొర్రా రాధాకృష్ణ(గాంధీ) స్పష్టం చేశారు. . నగరంలోని ఏ కన్వెన్షన్‌లో జరుగుతున్న నారెడ్కో అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ శనివారం రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సందర్శకుల

కోసం ఏర్పాటు చేసిన లక్కీ డ్రాను ప్రారంభించి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ విజయవాడ, అమరావతి ప్రాంతాలు రాష్ట్ర భవిష్యత్తుకు కేంద్ర బిందువుల వంటివని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు కేవలం ఈ ప్రాంతానికే కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపకరించేవని తెలిపారు . ప్రజలకు ఈ అభివృద్ధి పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు నారెడ్కో ఏర్పాటు చేసిన ఈ స్థిరాస్తి ప్రదర్శన చాలా ఉపయోగకరంగా ఉందని అన్నారు. వీయంసీ టీడీపీ పక్షనేత బాల స్వామి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకోవడానికి ప్రభు త్వం తీసుకుంటున్న సానుకూల చర్యలు మరింత ఉపశమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో సెంట్రల్ జోన్ ఛైర్మన్ సందీప్ మండవ, రాష్ట్ర నిర్వాహక ఉప కార్యదర్శి కిరణ్ పరుచూరి, హరి ప్రసాద రెడ్డి, చావా రమేష్, కోడ్ జగన్, వేమూరి సుబ్బారావు, ముసునూరి ప్రసాద్, శరత్, వాసిరెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతికోత్సవాల్లో కేబీఎన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పిబి సిద్ధార్థ కళాశాల, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 18, 19 తేదీల్లో నిర్వహించిన 'దసరా సాంస్కృతికోత్సవా'ల్లో తమ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి అనేక బహుమతులు గెల్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. శనివారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ బహుమతులు గెల్చుకున్న విద్యార్థులను అభినందించారు. రీల్స్ విభాగంలో ప్రథమ, క్లాసిక్ డాన్స్ లో ద్వితీయ, ఫోక్ డ్యాన్స్ లో తృతీయ, ఫ్లాష్ మాబ్ లో ద్వితీయ, వెస్ట్రన్ డ్యాన్స్ లో ద్వితీయ, కోలాటంలో తృతీయ బహుమతులు గెల్చుకున్నట్లు చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ కళాశాల డ్రమటిక్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కళారూపాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. డ్రమటిక్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ కె.రామకృష్ణ, మెంబర్ పి.స్వప్నలను అభినందించారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, బీఈడీ కాలేజీ కార్యదర్శి మాజేటి సతీష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాటిలేని మేటి నటుడు అక్కినేని

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తన నటనతో అశేష జనవా హినిని ఉల్లాసపరచిన సాటిలేని మేటినటుడు నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) అన్నారు. ఆదివారం ఉదయం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటి, ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం ఆవరణలో అక్కినేని విగ్రహం వద్ద ఎవర్ గ్రీన్ హీరో, పద్మవిభూషణ్, దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొన్న ఉమ్మడి చంటి మాట్లాడుతూ జీవితంలో అత్యంత పేదరికంతో పలు ఆటుపోట్లను ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి అక్కినేని అన్నారు. ఎక్స్ రే అధ్యక్షులు కొల్లూరి ప్రసంగిస్తూ చిత్రపరిశ్రమ మద్రాస్ నుండి హైదరాబాదు తరలి రావటంలో అక్కినేని కృషి అభినందనీయమని అన్నారు. జిఆర్కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ మరణించే వరకూ నటుడిగానే జీవించిన ధన్యజీవి అక్కినేని అన్నారు. సభలో చామర్తి వెంకట సుబ్బయ్య, పి రాజారావు, నాగమల్లిక, షఫీఉల్లా, పిసిహెచ్ పుల్లారెడ్డి, గంటేడి సుజాత, దుంపల లక్ష్మి కుమారి, చింతకాయల చిట్టిబాబు, ప్రభల శ్రీనివాస్, పలువురు అభిమానులు అక్కినేని విగ్రహానికి పూలమాలలు, పూలతో నివాళులు అర్పించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రపరీక్షా శిబిరం

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి లయన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోమలానగర్ లోని లయన్స్ సర్వీస్ సొసైటీ భవనంలో ఉచిత నేత్రపరీక్షా శిబిరం జరిగింది. జోన్ఛైర్పర్సన్ మోపిదేవి వెంకటేశ్వరరావు సౌజన్యంతో జరిగిన శిబిరంలో 30 మందికి నేత్ర పరీక్షలు జరిపి 10మందిని ఐఎల్ శస్త్రచికిత్సలకు ఎంపికచేశా రు. క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నాని, నేతలు రాయపాటి రాధాకృష్ణ, ఉప్పల సాంబశివరావు, అంబటి బసవ శంకరరావు, వేమూరి మురళీకృష్ణ, కంఠంనేని సుధాకరరావు, మ ఎమ్మారెడ్డి వెంకట కృష్ణారావు, కస్తూరి ప్రసాద్లు పర్యవేక్షించారు.

సామ్సంగ్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై పండుగ ప్రత్యేక ఆఫర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై మునుపెన్నడూ చూడని ధరలను ప్రకటించింది. ఈ ప్రత్యేక ధరలతో, కస్టమర్లు గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లను వాటి లాంచ్ నుండి అత్యంత ఆకర్షణీయమైన ధరలకు సొంతంచేసుకోవచ్చు. గెలాక్సీ ఎఫ్36 5జీ కేవలం రూ. 13999లకే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా, గెలాక్సీ ఎఫ్06 5జీ రూ. 7499 నుండి ప్రారంభమవుతుంది. గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఎస్24, గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ, గెలాక్సీ ఎ35 5జీ, గెలాక్సీ ఎం36 5జీ, గెలాక్సీ ఎం16 5జీ, గెలాక్సీ ఎఫ్36 5జీపై ఆఫర్లు ఈనెల 22 నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి.

ఆల్ఫా కాంప్లెక్స్ లో ఉచిత వైద్య శిబిరం.

విశాలాంధ్ర -కంచికచర్ల: కంచికచర్ల లో కారుణ్య ఎమర్జెన్సీ జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చెవిటికల్లు రోడ్డు లోని ఆల్ఫా కాంప్లెక్స్ లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కారుణ్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మొండ్రు సురేష్ బాబు తెలిపారు. కంచికచర్ల ఆల్ఫా కాంప్లెక్స్ యాజమాన్య వారి సహకారంతో ఉదయం 10 గంటల నుండి జరిగే ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే 2డి ఎకో, ఈ సి జి వంటి గుండె సంబంధిత పరీక్షలు ఉచితంగా చేస్తారు. షుగర్, బి పి, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. కొన్ని మందులు ఉచితంగా పంపిణీ చేస్తారు. కంచికచర్ల పరిసర పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కారుణ్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మొండ్రు సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు.